Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 90 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

గురువారం, 9 - 10 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## బీజేపీ ఎలక్షన్ కమిటీ కీలక సమావేశం.. అభ్యర్థుల పేర్లపై చర్చ



**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీలు వెలువడటంతో ప్రధాన పార్టీలు, కూటముల్లో ఒక్కసారిగా వేడి మొదలైంది. సీట్ల షేరింగ్, అభ్యర్థుల పేర్ల ఖరారుపై విస్తృత మంతనాలు, సమావేశాలు జరుగు తున్నాయి. బీజేపీ ఎలక్షన్ కమిటీ బుధవారంనాడు పాట్నాలో కీలక సమావేశం జరిపింది. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి ధర్మేంద్ర ప్రధాన్, ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, కో-ఇన్‌చార్జి కేశవ్ ప్రసాద్ మౌర్య ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. బీజేపీ కీలక నేతలు సమావేశంలో పాల్గొన్నారు. అభ్యర్థుల ఎంపికపై ప్రధానంగా ఈ సమావేశంలో చర్చిస్తున్నారు.

**ఎన్డీయే కీలక సమావేశం**

కాగా, ఎన్డీయే భాగస్వామ్య పార్టీల కీలక సమావేశం కూడా బుధ వారంనాడు పాట్నాలో నిర్వహిస్తున్నారు. బీజేపీ, జేడీయూ, ఎల్‌జేపీ (రామ్‌విలాస్), ఇతర భాగస్వామ్య పార్టీలకు చెందిన కీలక నేతలు ఇందులో పాల్గొంటున్నారు. ఆయా పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, బీజేపీ, జేడీయూ చెరో 103 స్థానాల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయి. జితిన్ రామ్ మాంఝీ 'హిందుస్థాని అవామ్ మోర్చా' 15 నుంచి 18 సీట్లు డిమాండ్ చేస్తోంది. బీజేపీ 7 నుంచి 8 సీట్లు ఇవ్వచూపుతోంది. చిరాగ్ పాశ్వాన్ ఎల్జేపీ 40 నుంచి 50 సీట్లు కోరుతుండగా, బీజేపీ 20 సీట్లు ప్రతిపాదిస్తోంది. మరోవైపు కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ కూడా బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేసేందుకు బుధవారంనాడు పాట్నాలో సమావేశమవుతోంది. సీట్ల షేరింగ్ ఫార్ములాను మాత్ర విపక్ష 'ఇండియా' కూటమి ఇంకా ప్రకటించలేదు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలను నవంబర్ 6, 11 తేదీల్లో రెండు విడతల్లో నిర్వహించనున్నట్టు ఈసీ ఇటీవల ప్రకటించింది. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.

## మంత్రి లోకేష్ కృషి.. ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం

**అమరావతి, (రాజధాని వార్తలు):** ట్రిపుల్ ఐటీల్లో మెస్ నిర్వ హణ బాధ్యతను అక్షయపాత్రకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అప్పగించారు. లోకేష్ తన మాట నిలబెట్టుకున్నారని ధన్యవాదాలు తెలిపారు విద్యార్థులు. ఇటీవల నూజివీడు ట్రిపుల్ ఐటీలో భోజనం సరిగా పెట్టడం లేదని విద్యార్థులు ఆందోళన చేశారు. అయితే, అక్షయపాత్ర ద్వారా నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని లోకేష్ నిర్ణయం తీసుకున్నారు. అక్షయపాత్ర ద్వారా నాణ్యమైన భోజనం అందుతోండటంతో సంతోషం వ్యక్తం చేశారు విద్యార్థులు. తమ సమస్య పరిష్కారానికి మంత్రి నారా లోకేష్ కృషి చేశారని ట్రిపుల్ ఐటీ విద్యార్థులు అభినందనలు తెలిపారు. అక్షయపాత్ర ద్వారా అందిస్తున్న పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన భోజనాలతో ఇప్పుడు నిజమైన మార్పు కనిపిస్తోందని విద్యార్థులు పేర్కొన్నారు.

## గ్రామోద్యోగ్ వికాస్ యోజన కింద ఎలక్ట్రిక్ కుండల తయారీ చక్రాలు ఉపయోగించడంపై శిక్షణ

**విజయవాడ, (రాజధాని వార్తలు):** ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ రాష్ట్ర కార్యాలయం, విజయవాడ,రాష్ట్ర సంచాలకులు డాక్టర్ ఎస్. గ్రిప్,ఆధ్వర్యంలో గ్రామోద్యోగ్ వికాస్ యోజన కింద ఎలక్ట్రిక్ కుండల తయారి చక్రాలు ఉపయోగించడం పై శిక్షణా తరగతులు సిరి వేల్పూర్ గ్రామం, గుడివాడ మండలం, కృష్ణాజిల్లా నందు ప్రారంభించడం జరిగింది. ఈ శిక్షణా తరగతులు 07.10.2025 తేదీ నుండి 16.10.2025 తేదీ వరకు నిర్వహించుచున్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో 20 మంది వరకు శిక్షణ పొందుటకు ఏర్పాటు చేయడమైనది. అదేవిధంగా ఈ శిక్షణ ప్రారంభ సమయంలో 40 నుంచి 50 మంది వరకు పాల్గొనటం జరిగింది.ఈ కార్యక్రమానికి (కే వి ఐ సి)రాష్ట్ర సంచాలకులు విజయవాడ, డా. ఎస్. గ్రిప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలోహాడాక్టర్ ఎస్.గ్రిప్ రాష్ట్ర సంచాలకులు,ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమలహా కమిషన్, రాష్ట్రకార్యాలయం, విజయవాడ.ఎం.ప్రభాకర రావు,సిరి వేల్పూరు గ్రామ పంచాయతీ అధ్యక్షులు అర్చన, సిరి వేల్పూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఆర్. ఎల్. ఎన్. మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్-2, ఎస్ ఓ, (కే వి ఐ సి) విజయవాడ పాల్గొన్నారు.ఆశిష్ కుమార్ చౌదరి, ఎగ్జిక్యూటివ్, కేవిఐసి, విజయవాడ పాపయ్య, మాస్టర్ ట్రైనర్. వంశీ, శాలీవాహన సంఘంలోని వ్యక్తి డాక్టర్ ఎస్.గ్రిప్ రాష్ట్ర సంచాలకులు, ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్, రాష్ట్ర కార్యాలయం, విజయవాడ మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులు ఉద్దేశం కుమ్మరులకు ఆధునిక ఎలక్ట్రిక్ కుమ్మరి చక్రాలు శిక్షణ ఇవ్వడం, తద్వారా గ్రామీణ ప్రాంతాలలో అధునాతన పనిముట్లతో వారి ఉత్పాదకతను మెరుగుపరచడం. ఈ శిక్షణా తరగతుల ద్వారా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి ఎలక్ట్రిక్ కుమ్మరి చక్రాలను ఉపయోగించడంపై ఆచరణాత్మక మరియు సిద్ధాంతపరమైన పరిజ్ఞానం పెంచడం ముఖ్య ఉద్దేశం అని తెలియపరిచారు. ఎం.ప్రభాకర రావు, సిరి వేల్పూరు గ్రామ పంచాయతీ అధ్యక్షులు మాట్లాడుతూ అభ్యర్థులు ఈ పది రోజుల



శిక్షణా తరగతుల్లో పాల్గొని ఆధునిక పరికరాల వినియోగాన్ని తెలుసుకొని తద్వారా కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవడం అదేవిధంగా తమ ఉత్పత్తుల ద్వారా గణపవరం గ్రామం యొక్క ఖ్యాతిని పెంచాలని తెలియపరిచారు. అర్చన, సిరి వేల్పూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ ఈ పది రోజుల శిక్షణా తరగతులు వినియోగం చేసుకుని ఆధునిక పద్ధతులు ద్వారా ఉత్పత్తి ఏ విధంగా పెంచుకోవాలి ఆధునిక యంత్రాలను ఏ విధంగా ఉపయోగించాలి తెలుసుకుని తమ యొక్క ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు.ఆర్. ఎల్. ఎన్. మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్-2, ఎస్ ఓ, (కే వి ఐ సి), విజయవాడ మాట్లాడుతూ (కే వి ఐ సి) గ్రామోద్యోగ్ వికాస్ యోజన కింద సాంప్రదాయ గ్రామీణ చేతివృత్తుల వారిని గుర్తించి వివిధ రకాలైన చేతివృత్తులలో ఆదాయాన్ని పెంచుటకు మరియు ఆధునిక పద్ధతులను ఉపయోగించడంలో శిక్షణ ఇవ్వడం జరుగుచున్నది. గ్రామోద్యోగ్ వికాస్ యోజన కార్యక్రమం వల్ల, చేతివృత్తుల వారు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి మరియు ఎక్కువ ఆదాయం మరియు తక్కువ శ్రమను పొందడం కొరకు మెరుగైన టూల్స్ /ఎక్విప్‌మెంట్ పై పనిచేయుట ద్వారా ప్రయోజనం పొందుతారు. అదేవిధంగా శిక్షణ పొందిన వారందరికీ మెరుగైన టూల్స్ ఎక్విప్మెంట్ కూడా అందజేయడం జరుగుచున్నదని తెలియచేశారు.



## పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లా పర్యటన

**కాకినాడ, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం చేపట్టనున్న కాకినాడ జిల్లా పర్యటన వివరాలు... ఉదయం 10 గంటలకి కాకినాడ జిల్లా కలెక్టరేట్‌లో మత్స్యకార ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీతో సమావేశమవుతారు. ఉప్పాడ ప్రాంత మత్స్యకారుల సమస్యలపై చర్చిస్తారు. మధ్యాహ్నం 2 గం.కు పిఠాపురం నియోజక వర్గం ఉప్పాడలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.

## రూ.1.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్



**అమరావతి, (రాజధాని వార్తలు):** 11వ ఎస్ఐపీబీ సమావేశంలో రూ. 1.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోద ముద్ర పడింది. ఈరోజు (బుధవారం) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్ష తన జరిగిన ఈ సమావేశంలో మంత్రులు పాల్గొన్నారు. మూడు 3 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఎస్ఐపీబీ సమావేశంలో ప్రాజెక్టుల వారీగా లోతైన చర్చ జరిగింది. భారీ ప్రాజెక్టులకు ప్రత్యేక అధికారుల నియామకానికి ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కంపెనీలు త్వరగా గ్రౌండ్ అయ్యేలా ప్రత్యేక అధికారులు బాధ్యత తీసుకోనున్నారు. అలాగే ఐటీ, ఇంధనం, టూరిజం, ఎరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో 30కి పైగా ప్రాజెక్టులకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. వీటి ద్వారా 67 వేల ఉద్యో గాలు వస్తాయని అంచనా. దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడికి 11వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. రూ.87,520 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రేడియన్ ఇన్ఫో టెక్ డేటా సెంటర్‌కు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. గతంలో ఎప్పుడూ ఈ స్థాయిలో ఎఫ్‌డీఐ రాలేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. రేడి యన్ ఇన్ఫో టెక్ డేటా సెంటర్ ఏర్పాటు కొత్త చరిత్రను లిఖిస్తుందని ఎస్ఐపీబీ సమావేశం పేర్కొంది. ఇక..అతిపెద్ద ఫారిన్ ఇన్వెస్టిమెంట్ సాధించడంపై ఐటీ మంత్రి నారా లోకేష్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు అభినందనలు తెలియజేశారు. 15 నెలల కాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తు న్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇప్పటి వరకు జరిగిన 11 ఎస్ఐపీబీల ద్వారా రూ. 7.07 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. దీని ద్వారా 6.20 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది.

## ఘోరం... బాణసంచా తయారీ పరిశ్రమలో భారీ పేలుడు

**కోనసీమ జిల్లా, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో బుధవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలోని బాణసంచా తయారీ పరిశ్రమలో పేలుడు సంభవించింది. దీంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఏడుగురు దుర్మరణం చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరొకరు ఆస్పత్రి కి తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయారు. అలాగే ఈ ఘటనలో మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు సమచారం. అయితే రాయవరం బాణసంచా దుర్ఘటనలో శ్రీ గణపతి గ్రాండ్ ఫైర్ వర్క్స్ యజమాని వెలుగు బంట్ల సత్యనారాయణమూర్తి మృతి చెందినట్లు గుర్తించారు. ఈ అగ్నిప్రమాదానికి సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

**సంఘటనా స్థలికి అనపర్తి ఎమ్మెల్యే**

మరోవైపు ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అక్కడకు చేరుకుని ఘటనా స్థలాన్ని



సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాలు సరిహద్దులో ఈ ఘటన జరిగిందన్నారు. 70 సంవత్సరాలుగా బాణాసంచా తయారీలో శ్రీ లక్ష్మీ గణపతి ఫైర్ వర్క్స్ వెలుగుబంట్ల సత్యనారాయణమూర్తికి అనుభవం ఉందన్నారు. ఆయన కూడా ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. నిబంధనలన్నీ కచ్చితంగా పాటించారని ఇటీవల అధికారుల తనిఖీల్లో వెల్లడయిందన్నారు. అయినప్పటికీ ఇలాంటి ఘటన జరగడం బాధాకరమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

## హద్దు మీరితే తోక కట్ చేస్తాం.. వైసీపీకి గంటా వార్నింగ్



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖ పర్యటనపై మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు స్పందించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. రేపు (గురువారం) జగన్ విశాఖకు వచ్చి నర్సీపట్నం మెడికల్ కాలేజ్‌కు వెళ్తామని అంటున్నారని.. ఎయిర్ పోర్ట్ నుంచి నర్సీపట్నం వరకు 63 కిలో మీటర్లు రోడ్ షో వేయాలని వైసీపీ ప్లాన్ చేసిందన్నారు. చాలా దూరం కాబట్టి హెలికాప్టర్‌లో వెళ్ళమని పోలీసులు చెప్పారని తెలిపారు. వైసీపీ హయాంలో పాలన ఎలా జరిగిందో అందరికీ తెలిసిందే అని చెప్పుకొచ్చారు. ఎయిర్ పోర్ట్‌లో ఆనాడు చంద్రబాబును అడ్డుకున్నారని..పవన్ కళ్యాణ్‌ను అడ్డుకున్నట్లు తాము చేయగలమన్నారు. కానీ అలా చేయమని.. జగన్ పర్యటనకు అనుమతులు ఇచ్చామన్నారు. గతంలో కూడా ఏపీలో చాలా చోట్ల జగన్ పర్యటనకు అనుమతి ఇచ్చామని.. ఎలాంటి సంఘటనలు జరిగాయో అందరికీ తెలుసని మాజీ మంత్రి అన్నారు. జగన్ తన పర్యటనలో లా అండ్ ఆర్డర్‌కు ఇబ్బందులు కలిగించారని విమర్శించారు. విశాఖలో మహిళల క్రికెట్ మ్యాచ్ ఉందని... ఇటువంటి సమయంలో జగన్ వస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కాలేజీలు కట్టాలని అనుకున్నారని తెలిపారు. నర్సీప ట్నం మెడికల్ కాలేజ్ పునాది స్థాయిలో ఉంటే.. వైసీపీ కార్యాల యాలు మాత్రం మహా రాజ ప్యాలెస్‌లా కట్టుకున్నారని ఎద్దేవా చేశారు. రుషికొండలో ప్రజా ధనంతో ప్యాలెస్ కట్టారని మండిపడ్డారు. జగన్ కల్తీ మద్యం కోసం మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని దుయ్యబట్టారు. తమిళనాడులో విజయ్ కార్యక్రమంలో 40 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారని తెలిపారు. గుడివాడ అమర్నాథ్ అవగాహన రాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎవరు అడ్డుకుంటారో చూస్తామంటే.. మక్కెలు ఇరగ కొడతామని మాజీ మంత్రి హెచ్చరించారు. చట్టానికి ఎవరూ అతీతులు కారని.. నిబంధన ఉల్లంఘిస్తే చట్టం తన పని చేసుకు పోతుందన్నారు. జగన్ వి వీకెండ్ రాజకీయాలని విమర్శించారు. దేని కోసం కోటి మందితో సంతకాలు చేస్తామని అంటున్నారని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం చేతకాని ప్రభుత్వం కాదన్నారు. జగన్‌కు అక్కడికి వెళ్లడానికి సిగ్గు ఉండాలని విమర్శించారు. హద్దు మీరితే...తోక ఎలా కట్ చేయాలో చంద్రబాబుకు తెలుసన్నారు. ఇటీవల పెద్దిపాలెంలో ఉత్తరాంధ్ర వైసీపీ నేతలు అత్యంత రహస్యంగా మీటింగ్ పెట్టారని.. అంత రహస్యంగా సమావేశాన్ని ఎందుకు పెట్టాల్సి వచ్చిందో చెప్పాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు.

**స్టీల్ ప్లాంట్‌పై..**

'స్టీల్ ప్లాంట్ కోసం నేను రాజీనామా చేశాం. మేము స్టీల్ ప్లాంట్ కోసం 11 వేల కోట్ల రూపాయల ప్యాకేజీని తెచ్చాం. వైసీపీ హయాంలో ఒక్క రూపాయి ప్యాకేజీ రాలేదు' అని గంటా శ్రీనివాస రావు పేర్కొన్నారు.

# వాల్మీకి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన యస్.పి. అజిత వేజెండ్ల



**గుంటూరు, (రాజధాని వార్తలు):** జిల్లా పోలీసు కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా యస్.పి. రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలను పెంపొందించుకోవాలి. రామాయణంను రచించిన గొప్ప వ్యక్తి వాల్మీకి ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే మధుర కావ్యం రామాయణం. గొప్ప కావ్యాన్ని రచించి యుగాలు మారినా కూడా ఆదర్శంగా నిలిచే విధంగా వాల్మీకి మహర్షి సమాజానికి అందించడం గొప్ప విషయం. రామాయణ కర్త వాల్మీకి స్వగుణ ధర్మముతో మహర్షిగా రూపాంతరం చెందడమే గాక ఆదికవిగా ఎంతో గౌరవించబడి, సాంప్రదాయ రచయితగా కీర్తించబడ్డారని కొనియాడారు. ఆధునిక సమాజంలో మనం ఉపయోగించే ప్రసార కౌశలాలు, కార్యనిర్వహణ కౌశలాలు, ప్రశాసనం, నగర, గ్రామీణ నిర్మాణ యోజన, సార్ధకమైన వ్యూహ రచనా నిర్మాణం, ఆంతరిక రక్షణా పద్ధతి, యుద్ధ వ్యూహ రచన మొదలైనవాటికి రామాయణ రచన నిధి వంటిదని, ఇంత విలువైన సత్యాలను చెప్పి, ఇంతటి మహత్తర కావ్యాన్ని అందించిన కవి వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో అందరూ నడవాలని సూచించారు. వాల్మీకీ జయంతి సంధర్భంగా వారు ప్రబోధించిన ఆశయాలను, పవిత్రమైన ఆలోచనలను ప్రతి ఒక్కరూ జ్ఞప్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యస్.పి.తో పాటు అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సౌజన్య, ఎస్‌బి డిఎస్పీ శ్రీనివాసరావు, రూరల్ డిఎస్పీ జి.శ్రీనివాసరావు, కావలి డిఎస్పీ శ్రీధర్, ఆత్మకూరు డిఎస్పీ వేణుగోపాల్, డి.యస్.పి.(ఎ.ఆర్) చంద్రమోహన్, ఏఓ చంద్రమౌళి, ఆర్ఐ వెల్ఫేర్ రాజారావు, పోలీస్ కార్యాలయ సూపరింటెండెంట్స్, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సమీక్షా సమావేశం నిర్వహించిన గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి ఐపిఎస్ పాల్గొన్న జిల్లా యస్.పి. అజిత వేజెండ్ల




**గుంటూరు, (రాజధాని వార్తలు):** మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు, డిఎస్పీ మరియు ఆ పై స్థాయి పోలీసు అధికారులతో గుంటూరు రేంజ్ ఐజి, జిల్లా యస్.పి.తో కలిసి సమీక్షా సమావేశం నిర్వ హణ. జిల్లాలో ప్రస్తుత పరిస్థితులు, తీసుకోవాల్సిన చర్యలను ఆరా తీసి, పలు సూచనలు చేసిన చేసిన గుంటూరు రేంజ్ ఐజి ప్రాపర్టీ, రౌడీ ఎలెమెంట్స్, గాంజా, మిస్సింగ్ కేసులు, పోక్సో, మహిళలపై జరిగే నేరాల నివారణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశాలు. బేసిక్ పోలీసింగ్ అమలు చేయాలని ఆదేశాలు. రాత్రి, పగలు డ్రోన్ పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలని ఆదేశాలు. ప్రతి గ్రామంలో సిసి కెమెరాల ప్రాముఖ్యత వివరించి, ఏర్పాటు చేసుకొనేలా ప్రోత్సహించి, ఏర్పాటు చేయించాలి. విజబుల్ పోలీసింగ్, విలేజ్ విజిట్ చేసి ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలి. గాంబ్లింగ్ ఆడేవారితో పాటు, నిర్వాహకులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. సోషల్ మీడియా వేదికలలో ఇష్టానుసారం పోస్టులు పెట్టే వారిపై పోలీస్ శాఖ నిరంతర నిఘా ఏర్పాటు చేశామని, అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రమాదాలు ఎక్కువగా జరిగే సమయం, ప్రాంతాలను విశ్లేషించి, ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశాలు. జిల్లాలో తీసుకుంటున్న ప్రణాళికలు, ముందస్తు చర్యలు వివరించిన జిల్లా యస్.పి. జిల్లా అధికారులకు అమూల్యమైన సలహాలు, సూచనలు అందించిన ఐజికి ధన్యవాదాలు తెలిపిన యస్.పి. ఈ సమావేశంలో ఐజి జిల్లా యస్.పి.తో పాటు అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సౌజన్య, సబ్ డివిజన్, ఎస్‌బి, ఏఆర్ డిఎస్పీలు, పిసిఆర్, డిసిఆర్‌బి, సైబర్ సిఐ పాల్గొన్నారు.

# కరేడు గ్రామ రైతులతో కలెక్టర్





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ హిమ వంశీతో కలిసి కరేడ్ వద్ద నిర్మితమవుతున్న ఇండోసోల్ పరిశ్రమకు సంబంధించి భూములు ఇచ్చిన రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పరపాలెం, రామకృష్ణాపురం, ఉలవపాడు, చేవూరు, రావూరు, కరేడు పలువురు రైతులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని అవసరమైతే పై అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి అందరికీ న్యాయం జరుగే విదంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాస్థాయి నేగోసియేషన్ కమిటీ ద్వారా భూములు ఇచ్చిన రైతులకు ఎంత మేర నగదు చెల్లించవలసిందో చర్చించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో APIIC, ZM రాజశేఖర్, జి.ఎం. శివకుమార్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# రాజు తలచుకుంటే...ఎంత నేరచరితుడైనా ఓకే




**(రాజధాని వార్తలు):** ఏపీలో రూ. 3,570 కోట్ల లిక్కర్ స్కాంలో జైలు కెళ్లి బెయిల్ పై బయట కొచ్చిన వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి మన ప్రధాని మోదీ అరుదైన గౌరవం ఇచ్చి అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశారు. అమెరికాలో అక్టోబరు 27 నుంచి జరగబోయే ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశానికి 16 మంది సభ్యుల భారత బృందంలో మిథున్ రెడ్డి పేరును చేర్చి సంచలనం కలి గించారు. టీడీపీ, జనసేన ఎంపీలు ఉన్నప్పటికీ వారిలో ఏ ఒక్కరికి అవకాశం ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీ ఎంపీ మిథున్ రెడ్డికి చోటు కల్పించడం ఆశ్చర్యమనే చెప్పాలి. ఈ ప్రకటన వచ్చిన వెంటనే మిథున్ రెడ్డి తన పాస్ పోర్టు కోసం కోర్టుకు కూడా వెళ్లారు. ప్రతిపక్షాలకు అవకాశం కల్పించాలని అనుకుంటే జైలుకెళ్లి తాజాగా బెయిల్ పై బయట కొచ్చిన మిథున్ రెడ్డికి కాకుండా వైసీపీలో వేరొకరికి చోటు కల్పించి ఉంటే విమర్శలు తలెత్తేవి కావు. కోట్లు కొల్లగొట్టిన నేర చరిత్రులంటే మోదీకి మహా ఇష్టమనేది జగన్మోహనరెడ్డి ఉదంతమే పెద్ద ఉదాహరణ. సీబీఐ, ఈడీ కేసుల్లో చిక్కుకుని 16 నెలలు జైలు చేసిన జగన్...పుష్కరకాలంగా బెయిల్ పై తిరుగుతూ కోర్టు మెట్లు సైతం ఎక్కడం లేదంటే అది మన మోదీ మహత్యమని దేశ ప్రజలకు కరతలామకమే. మిథున్ రెడ్డి విషయంలో మోదీ ఇలా వల్లమాలిన ప్రేమ ఒలకబోయడంలో అంతరార్థం లేకపోలేదు. వైసీపీలో జగన్ తర్వాత అంతటి ఆర్థిక, అంగబలం ఉన్న నాయకుడు మిథున్ రెడ్డి తండ్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కావడమే. అటువంటి పెద్దిరెడ్డి తమ కేసుల నుంచి బయట పడటం కోసం బీజేపీలో చేరేందుకు రాయబారాలు నడుపుతున్నారనే వదంతులు గతంలో వచ్చాయి. ఈ నేపథ్యంలోనే దానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారనడానికి తార్కాణంగా మిథున్ రెడ్డిని ఐక్యరాజ్య సమితికి వెళ్లే బృందంలో కలిపేశారనే వాదనలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఈ బృందానికి బీజేపీ ఎంపీ పురంధేశ్వరి నాయకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. అమెరికాలో మిథున్ రెడ్డిని చూసిన ఎన్నారైలు ఈయన మొన్నటి దాకా జైల్లో ఉన్నాడు కదా.. ఇంతకంటే ఇండియాలో మంచోడే దొరకలేదా అని ఆశ్చర్యపోక మానరు. ఎవరేమనుకున్నా.. ఇటువంటి లత్తుకోరు రాజకీయాలు బీజేపీకి వెన్నతో పెట్టిన విద్య అనేది మరోసారి రుజువయింది. కూటమి ప్రభుత్వం పట్టుకుని జైల్లో పెట్టించిన మిథున్ రెడ్డికి కూటమిలో భాగంగా ఉన్న బీజేపీ అధిష్టానం అగ్రనేత తీసుకున్న ఈ నిర్ణయం మోదీ భజన చేస్తున్న టీడీపీ, జనసేన నాయకులకు, శ్రేణులకు మింగుడుపడని అంశంగా పరిణమించింది. రూ. 3,570 కోట్లం బిగ్ బాస్‌కు చేరవేసిన మిథున్ రెడ్డి లిక్కర్ కేసు కూడా ఇక మూలనపడబోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.. ఎనీ డౌట్...?

# పని గంటలు పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలి

## - సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు కౌలు, రైతు సంఘాలు డిమాండ్



**అమలాపురం, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కార్మికుల యొక్క పని గంటలు పెంచుతూ రాష్ట్ర శాసనసభ తీర్మానం చేయడానికి నిరసిస్తూ సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు,కౌలు, సంఘాలు నేడు అమలాపురం గడియారం సెంటర్ వద్ద నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం మాల మహానాడు పౌర హక్కుల సంఘంకేవీపీస్ సంఘాలు మద్దతుగా నిలవడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు సిఐటియు జిల్లా అధ్యక్షులు జి దుర్గాప్రసాద్ రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎం వెంకటేశ్వరరావులు కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు దళిత సంఘాల నాయకులు గిడ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని అనేక పోరాటాల ఫలితంగా రక్తాన్ని చిందించి 18 గంటల పని దినాన్ని ఎనిమిది గంటల పని దినాలుగా పోరాడు సాధించుకున్నారని నేడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం యొక్క ఒత్తిడికి లోనై ఎనిమిది గంటలు ఉన్నపని గంటలను 13 గంటలకు పెంచుతూ తీర్మానం చేయడం కార్పొరేట్ కంపెనీలకు మేలు చేకూర్చే విధంగా మానవ శ్రమను దోపిడీ చేసేందుకు ఈ పని గంటలు పెంపు జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు మహిళలపై రోజురోజుకీ దాడులు పెరుగుతున్న నేపథ్యంలో రాత్రిపూట కూడా మహిళలతో పని చేయించే కుట్రకు చేస్తున్నారని ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు తక్షణం పనిగంటలు పెంచిన అసెంబ్లీ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు వ్యవసాయ కార్మికుల కౌలు రైతు సంఘం కెవిపిఎస్ రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం పౌరహక్కుల సంఘాల నాయకులుటి నాగ వరలక్ష్మి, బి సతీష్, నాగబాబు, సిహెచ్ బాబ్జి, జి దైవ కృప, విజయ పార్వతి, రత్నకుమారి, బుంగ సత్యనారాయణ, తాడి శ్రీరామ్మూర్తి, శెట్టిబత్తుల తులసిరావు, అమలుదాసు బాబురావు, రాంబాబు జల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

## - చుంచుపల్లి, లక్ష్మీదేవి పల్లి, సుజాత నగర్ మండలాల్లో పర్యటించిన కాంగ్రెస్ నేతలు

## - ఆశావాహుల నుంచి దరఖాస్తుల స్వీకరించిన నేతలు - రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని





**కొత్తగూడెం, (రాజధాని వార్తలు):** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తగూడెం నియోజకవర్గంలోని చుంచుపల్లి, లక్ష్మీదేవి పల్లి మండలాల్లోని గ్రామాల్లో పర్యటించారు. సర్పంచులు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, జడ్పిటిసి స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కోనేరు సత్యనారాయణ, జడ్పీ మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అగ్రస్థానంలో నిలవాలని పిలుపునిచ్చారు. తాము స్వీకరించిన దరఖాస్తులను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధి నాయకత్వానికి అందజేయడం జరుగుతుందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, పదవుల కోసం ఆశించకుండా పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం పని చేయాలన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి నాయకుడు,కార్యకర్త గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వివరించారు.

# ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు : జిల్లా కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి



**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడి తల్లి అమ్మవారి సిరిమాను జాతర మహోత్సవం దిగ్విజయంగా జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. ఉత్సవం ప్రశాంతంగా, విజయవంతంగా జరగడానికి కృషి చేసిన అధికారులకు, పోలీసు యంత్రాంగానికి, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, దేవాదాయ శాఖ, మున్సిపల్ సిబ్బందికి, ముఖ్యంగా సంపూర్ణంగా సహకరించిన భక్తులందరికీ ఒక ప్రకటన ద్వారా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఒక్కరోజు తిరుపతి జిల్లా పర్యటన అనంతరం తిరుగు పయనమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి సాదర వీడ్కోలు






**తిరుపతి, (రాజధాని వార్తలు):** ఒక్కరోజు పర్యటన అనంతరం తిరుగు పయనం అయిన గౌరవ ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి సాదర వీడ్కోలు పలికారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ నగర పాలక మున్సిపల్ కమిషనర్ మౌర్య, ఎస్పి సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, అనంతపురం రేంజ్ డిఐజి షిమోషీ వాజ్పేయి, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, చంద్రగిరి శ్రీకాళహస్తి, గంగాధర నెల్లూరు పూతలపట్టు, సత్యవేడు శాసనసభ్యులు పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, డాక్టర్ థామస్, మురళీమోహన్,ఆదిమూలం,తుడా చైర్మన్ సి దివాకర్ రెడ్డి,చూడ చైర్మన్ శ్రీమతి హేమలత, శాప్ చెర్మన్ రవి నాయుడు,యాదవ కార్పొరేషన్ చెర్మన్ నర్సింగ్ యాదవ్, వన్య కుల క్షత్రియ కార్పోరేషన్ చైర్మన్ సి ఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, తిరుపతి రెవెన్యూ అధికారి రామ్మోహన్ ప్రజా ప్రతినిధులు తదితర అధికారులు ప్రజాప్రతినిధులు గౌ.ముఖ్యమంత్రి వర్యులకు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు. తిరుపతి జిల్లా ఒక్కరోజు పర్యటన ముంగించుకుని తిరుగు పయనమైన గౌ. ఆ.ప్ర. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రంగంపేట సమీపం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద సాదర వీడ్కోలు లభించింది. ముఖ్యమంత్రి వర్యులకు హెలిప్యాడ్ వెలుపల కార్యకర్తలు, ప్రజలు వీడ్కోలు పలికారు. అనంతరం మధ్యాహ్నం 2.25 గంటలకు గౌ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఉండవల్లికి బయలుదేరి వెళ్లారు.

# వైఎస్ఆర్సిపి నెల్లూరు నగర నియోజకవర్గ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులతో వర్క్ షాప్ నిర్వహించిన పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

**- పార్టీ బలోపేతమే లక్ష్యంగా అనుబంధ సంఘాలు పనిచేయాలని నేతలకు దిశా నిర్దేశం - పార్టీ కార్యక్రమాల్లో యువతను భాగస్వామ్యం చేసి పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచన**




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాంజీ నగర్ ఆఫీస్‌లో వైస్సార్సీపీ నగర నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులతో వైస్సార్సీపీ సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వర్క్ షాప్ నిర్వహించారు. ఆయా అనుబంధ సంఘాల అధ్యక్షులు.. డివిజన్ ఇంచార్జ్‌లను సమన్వయం చేసుకుంటూ..నియోజకవర్గ స్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అలాగే పార్టీ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై.. ఉత్సాహంగా ఉన్న వారిని ఎంపిక చేసి పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలన్నారు. రాబోయే రోజుల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వారికి తెలియజేశారు.

# తొమ్మిది అజెండాలకు కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం




**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం జరిగింది. చైర్ పర్సన్ సుప్రజా అధ్యక్షతన కమిషనర్ బాలకృష్ణ సమావేశం జరిపారు. తొమ్మిది అజెండాలను అభివృద్ధి కోసం ప్రవేశ పెట్టగా కౌన్సిల్ మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర పంచాయతీని అన్ని రకాల ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో అభివృద్ధి చేసే దిశగా కృషి చేసున్నామన్నారు. సీసీ రోడ్లు, కాలువలు, మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు అన్ని సౌకర్యాలు కలిగిస్తామని చెప్పారు. అంతేకాక ఎక్కడా నీటి సమస్యలు ఉన్నాయో అక్కడ నీటి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు కూడా తమకు అన్ని విధాలుగా సహకరిస్తేనే అభివృద్ధి చేయగలమని చెప్పారు. వార్డుల విభజన విషయంలో కూడా ప్రణాళిక బద్దంగా చేస్తామని అన్నారు.

**వార్డుల విభజన ఎలా చేస్తారు**

నగర పంచాయతీ గ్రేడ్ 2 గా మారిన తర్వాత 27 వార్డులకు పెంచేలా అధికారులు సన్నహాలు చేశారు. దీనికి ప్రభుత్వం కూడా ఆమోదం తెలిపింది. అయితే వార్డుల విభజన విషయంలో అవకతవకలు ఉన్నాయని వైసీపీ కౌన్సిలర్లు కమిషనర్ బాలకృష్ణ దృష్టికి తీసుకు వెళ్లారు. కెనాల్స్ బట్టి, లేక ఇళ్ల పేర్లను బట్టి కాకుండ వీధి పేర్లను బట్టి లేక ఆయా ఏరియాలను బట్టి విభజన చేస్తే బాగుంటుందని తెలిపారు. లేకుంటే ఎన్నికల సమయంలో తాము తిరగలేక, వీధులు వెతుక్కోలేక ఇబ్బందులు పడుతామన్నారు. వార్డుల విభజన విషయంలో అందరీ అభిప్రాయాలను కూడా తీసుకోవాలని కోరారు. కమిషనర్లు ఈరోజు ఉంటారు రేపు పోతారు కానీ మేము లోకల్ వాళ్ళం కాబట్టి అటు ప్రజలకు మాకు ఇబ్బంది లేకుండా విభజన చేయాలన్నారు.

**రెండు నెలలు ప్రజలకు వ్యాపారస్తులకు తప్పని తిప్పలు**

ముంబై జాతీయ రహదారిపై ఆక్రమణలు తొలగించేందుకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కౌన్సిల్ మండలి, కమిషనర్ బాలకృష్ణ చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. కేవలం కాలువలలో పూడిక తీస్తామని చెప్పి ముందు చెప్పారు. వెంటనే కాలువలు కూడా నిర్మిస్తామని అన్నారు. అయితే పనులు మొదలు పెట్టిన తర్వాత ప్లాన్ మొత్తం మార్చేసారు. హైవే వారితో మాట్లాడి సర్వీస్ రోడ్డు వేసి ఫుట్ పాత్ వేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కేవలం కాలువలలో పూడిక తీతలే కదా నెలలో అయిపోద్దిలే దారులు వేసుకుందాం అనుకుంటే పాలకులు, అధికారులు బాంబు పేల్చారు. పనులు పూర్తి అయ్యేందుకు ఇంకో రెండు నెలలు పడుతుందని చెప్పారు. దీంతో వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు చెందుతున్నారు. ఇన్ని రోజులు ఇలా ఉంటే తాము ఎలా బాటలు వేసుకోకుండా ఉండాలని మండిపడుతున్నారు. విజన్ ఉన్న ప్రభుత్వంలో విజన్, ప్రణాళిక లేకుండా ప్రజలను ఇబ్బంది పెట్టలే పనులు చేస్తారని ప్రశ్నిస్తున్నారు. రెండు నెలల్లో కనుక పూర్తి కాకుంటే రాబోయే స్థానిక ఎనికల్లో తమ సత్తా కూడా చూపించాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. అభివృద్ధి పేరుతో ప్రజలను వ్యాపారస్తులను ఇబ్బందులు పెట్టేలా చేయడం సరికాదంటున్నారు. ఇకనైనా రెండు నెలలు పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలని కోరుతున్నారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో స్మశానవాటికల అభివృద్ధికి కృషి చేస్తున్నా

**- బుజబుజ నెల్లూరులో స్మశానవాటిక కర్మక్రతువుల భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి**




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 25వ డివిజన్, బుజబుజ నెల్లూరులోని స్మశానవాటికలో 10 లక్షల రూపాయలతో నిర్మించిన కర్మక్రతువుల భవనాన్ని ప్రారంభించి, మరో 10 లక్షల రూపాయలతో ప్రహరీ గోడకు శంకుస్థాపన చేసిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. గత 11 సంవత్సరాలలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అనే తేడా లేకుండా స్మశానవాటికలు, కబరస్తాన్, సమాధుల తోటలలో ప్రజలకు కనీసపాటి వసతుల కల్పనకు నా శక్తిమేర కృషి చేశా. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. కర్మక్రతువుల భవనం లేక అనేక సంవత్సరాలుగా బుజబుజ నెల్లూరులో ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 10 వేల మందికి మేలు చేసే విధంగా దానిని నిర్మించి, పారంభించాం. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. 25వ డివిజన్ బుజబుజ నెల్లూరు స్మశానవాటికలో కర్మక్రతువుల భవనానికి 10 లక్షల రూపాయల నిధులు ఇచ్చిన నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, కార్పొరేటర్ బద్దెపూడి నరసింహ గిరి, డివిజన్ అధ్యక్షులు బైనబోయిన శేషు యాదవ్, టీడీపీ నాయకులు మాతంగి కృష్ణ, బ్రహ్మారెడ్డి, నగళ్ల రాము, దొడ్డక రమేష్, హరి నాయుడు, షబ్బీర్, దూడల ప్రసాద్ రావు, పులి నాగేశ్వర రావు, గుంటి కృష్ణయ్య, కరీముల్లా, పోలయ్య, అశోక్, రాజా, మాబాషా, చెన్నకేశవ, సిద్దయ్య, జయరామరాజు, లక్ష్మణ్ రాజు, మాతంగి నరసింహులు, జమునమ్మ, ఇంద్రసేనమ్మ, పర్వీన్, సుహైనా, బీజేపీ నాయకులు మొగరాల సురేష్, జనసేన నాయకులు చిత్తలూరి సుందర రామిరెడ్డి, పావుజెన్ని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ అవినీతిలో సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకునే ముందు అవినీతి తిమింగలాలపై మొదట చర్యలు తీసుకోవాలని బిజెపి నేత మిడతల రమేష్ పబ్లిక్ అండ్ హెల్త్ డిప్యూటీ ఎస్ఈకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన వినతిపత్రం అందజేశారు. వందల కోట్ల అవినీతి హౌసింగ్ అధికారులును వదిలేసి సచివాలయ సిబ్బందిపై చర్యలకు రంగం సిద్ధం చేశారన్నారు. హౌసింగ్ ఎండి కార్యాలయం నుండి నెల్లూరు అర్బన్ లో 6 మంది సచివాలయ సిబ్బందిపై చర్యలు కొరకు పబ్లిక్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఎస్ ఈ కార్యాలయానికి ఉత్తర్వులు అందాయన్నారు. నెల్లూరు అర్బన్ హౌసింగ్‌లో డిఈ దయాకర్ కాంట్రాక్టర్ జేఎన్ఆర్‌లు కలిసి నాటి ప్రభుత్వ పాలకుల అండతో అక్రమాలతో గృహ నిర్మాణాలు చేపట్టారన్నారు.

# నెల్లూరు కూరగాయల మార్కెట్లో జిఎస్టిపై అవగాహన





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని నెల్లూరు కూరగాయల మార్కెట్ నందు జీ.ఎస్.టీ. 2.0 సంస్కరణల పై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతోంది. జీఎస్టీ 2.0తో అన్నింటా రేట్లు తగ్గి సామాన్య ప్రజలకు ఊరట దక్కింది. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. స్థానిక వ్యాపారులకు, ప్రజలకు, దుకాణదారులకు జీఎస్టీ 2.0 ద్వారా కలిగే లబ్ధిని వివరించాము, జీఎస్టీ తగ్గింపుతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారు. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. కేంద్ర ప్రభుత్వం జీ.ఎస్.టీ. 2.0 సంస్కరణల ద్వారా దాదాపు 83 రకాల వస్తువుల ధరలు తగ్గాయి. అందులో పాల ఉత్పత్తులు, హార్డ్‌వేర్, వ్యవసాయ పనిముట్లు, పుస్తకాలు, నిత్యావసరాలు వంటి అన్ని రకాల వస్తువులు తగ్గడంతో పేద, మధ్య తరగతి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. జీఎస్టీ తగ్గడం వల్ల స్థానికంగా వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయని వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి సీతారామన్ నిర్ణయాలను రాష్ట్ర మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జి.ఎస్.టీ. 2.0 సంస్కరణలను సమర్థించి సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారు. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. పై కార్యక్ర మంలో నెల్లూరు ఎ.ఎం.సి. చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, వైస్ చైర్మన్ రాపూరు శేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, ఏ.ఎం.సీ. డైరెక్టర్లు శివకుమార్, సాయి లక్ష్మణ్, సుధాకర్, బాబు, సురేష్, గునుకుల విజయ లక్ష్మీ, సురేఖ, ప్రసూన, శైలజ, మార్కెట్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## జాతి సంస్కారానికి భావోద్వేగాల కళంకం

కొన్ని సంఘటనలు యాదృచ్ఛికంగా జరగవు. అదే సమయంలో ఫలానా సంఘటన వెనుక కొన్ని ప్రేరేపిత శక్తులున్నాయని కూడా చెప్పడం సరైనది కాదు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై ఒక న్యాయవాది బూటు విసిరేందుకు ప్రయత్నించిన సంఘటనకు కూడా ఇదే వర్తిస్తుంది. భారత దేశంలో ఎలాంటి భావోద్వేగ పరిస్థితులు నెలకొన్నాయో, ప్రజలు ఏ మనోభావాలకు ప్రేరితులవుతున్నారో చెప్పేందుకు ఇది ఉదాహరణ. అంతే కాదు, మీడియా ఒక వ్యాఖ్యను సమగ్రంగా ప్రసారం చేసేందుకు సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ఏం జరుగుతుందో కూడా ఈ పరిణామాలు రుజువు చేస్తున్నాయి. విషయాన్ని సమగ్రంగా అర్థం చేసుకోలేనప్పుడు, దేశంలో ఉన్న ప్రజాస్వామిక సంస్కృతి, దాని చరిత్ర గురించి అవగాహన లేనప్పుడు, భారత రాజ్యాంగం స్ఫూర్తిని జీర్ణించుకోలేనప్పుడు ఇలాంటి సంఘటనలు జరిగేందుకు ఆస్కారం ఉన్నది. కొన్ని వందల సంవత్సరాల పాటు అనేక శక్తులతో పోరాడిన తర్వాత దేశానికి ప్రజాస్వామిక వ్యవస్థ లభించింది. అనేక మంది మేధావులు చర్చించిన తర్వాత రాజ్యాంగాన్ని రూపొందించుకున్నాం. రాజ్యాంగంలోని ప్రగతిశీల అంశాల ఆధారంగానే కాలం చెల్లిన దురాచారాల్ని, అన్యాయాల్ని అనేకం మనం వదుల్చుకోగలిగాం. నిజానికి మతాల్లోని దుర్మార్గాలను కూడా తొలగించుకుని కాలానికి తగ్గట్లుగా మార్చుకునేందుకు కూడా రాజ్యాంగ వ్యవస్థలే దోహదం చేశాయి. అందువల్లే మనం సంప్రదాయాల్ని పాటించినా ఆధునిక జీవన విధానాలను అనుసరిస్తున్నాం. నాయకులు రాజకీయ ప్రయోజనాలు ఆశించి కాలాన్ని వెనక్కి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తారు కానీ రాజ్యాంగం ప్రగతిశీలంగానే ఉంటుంది. అంతే కాదు, ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామిక దేశమైనప్పటికీ అనేక దేశాల మాదిరి మన దేశంలో అల్లకల్లోలాలు, అస్థిరత ఏర్పడలేదంటే ఇది కొన్ని వేల శతాబ్దాలుగా మనం రూపొందించుకున్న వ్యవస్థలు ఎప్పటికప్పుడూ మారుతూ పరిపక్వంగా రూపొందుతున్నాయనే అర్థం. మన సంప్రదాయం సహనాన్ని బోధిస్తుంది. మన తత్వశాస్త్రం సహనాన్ని బోధిస్తుంది. మన రాజ్యాంగం సహనాన్ని ఆచరిస్తుంది. దీన్ని పలుచన చేయవద్దు.. అని జస్టిస్ చిన్నప్పరెడ్డి అన్నారు. ఎందుకో కానీ దేశంలో అసహనం విపరీతంగా పెరిగిపోతున్నదని కొన్ని సంఘటనలు నిరూపిస్తున్నాయి. మన దేశానికి ప్రజాస్వామ్యం కొత్తది కాదని, బుద్ధుడి కాలంలోనే సంఘాలు పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానాలను పాటించాయని అంబేడ్కర్ రాజ్యాంగ సభలో చెప్పారు. తమిళనాడులో కంజీవరం సమీపంలోని గ్రామాల్లో అనేక ఆలయాల గోడలపై బ్యాలెట్ బాక్స్, బ్యాలెట్ పేపర్‌ల గురించి ప్రస్తావన ఉన్నదని టంగుటూరి ప్రకాశం కూడా రాజ్యాంగ సభలో తెలిపారు. ఆధునిక ప్రజాస్వామ్య పద్ధతులు దేశానికి కొత్త కాదని అన్నారు. నిజానికి జనసంఘ్ సిద్ధాంతకర్త దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రజాస్వామ్యం సహజంగా ఇమిడిపోయినందువల్లే దేశం ఇంత సజావుగా నడుస్తోందని అభిప్రాయపడ్డారు. వేదిక్ సభలు, సమితిలు ప్రజాస్వామ్యయుతంగా జరిగేవని ఆయన చెప్పారు. దేశ సమైక్యతకు ప్రజాస్వామ్యం ఒక సమర్థమైన సాధనమని దీనదయాళ్ చెప్పారు. కాని ఈ ప్రజాస్వామిక స్ఫూర్తి రోజురోజుకూ తగ్గిపోతోందా? నిజానికి జస్టిస్ గవాయ్ ఎక్కడా ఒక మతాన్ని విమర్శించినట్లు దాఖలాలు లేవు. మధ్యప్రదేశ్‌లో ఖజురాహో శిల్ప కళా ఖండాలలో భాగమైన జవారీ ఆలయంలో ఏడు అడుగుల ఖండిత విష్ణుమూర్తి విగ్రహాన్ని పునరుద్ధరించాలని దాఖలైన పిటిషన్‌ను విచారిస్తూ ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలను పూర్తిగా ఉటంకించనందువల్లే ఈ వివాదం తలెత్తింది. ఈ విగ్రహాన్ని మళ్లీ యథాతథంగా పునర్నిర్మించి ప్రాణప్రతిష్ఠ చేయాలని రాకేశ్ దలాల్ అనే వ్యక్తి గత కొంతకాలంగా కేంద్ర హోంమంత్రిత్వ శాఖకూ, ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకూ వినతి పత్రాలు సమర్పిస్తూనే ఉన్నారు. నిరసన ప్రదర్శనలు కూడా నిర్వహించారు. చివరకు సుప్రీంకోర్టు తలుపు కూడా తట్టారు. 'ఇది ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పరిధిలోనిది. అలాంటిది ఆ సంస్థ అనుమతిస్తుందో లేదో తెలియదు. అందులో అనేక అంశాలు ఇమిడి ఉన్నాయి' అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ సెప్టెంబర్ 16న స్పష్టంగా చెప్పారు. అంతటితో ఊరుకోకుండా 'వెళ్లి మీ దేవుడినే ఏమైనా చేయమని అడగండి.. మీరు విష్ణుభగవానుడి పరమభక్తుడైతే ఆయననే ప్రార్థించి ధ్యానం చేయండి.. లేకపోతే ఖజురాహోలో అతి పెద్ద శివలింగం ఉన్నది కదా.. మీరు శైవమతానికి వ్యతిరేకం కాకపోతే అక్కడకు వెళ్లి ప్రార్థన చేయొచ్చు' అని సలహా ఇచ్చారు. గవాయ్ మనస్ఫూర్తిగానే ఈ సలహా ఇచ్చి ఉండవచ్చు. ఖజురహో నిజానికి ఒక తత్వానికి కట్టుబడి ఉన్నది కాదు. అక్కడి శిల్పాల్లో వైష్ణవం, శైవంతో పాటు, జీవితంలో ఇమిడిపోయిన ప్రేమ, ప్రకృతి, కామం, స్వలింగ సంపర్కం, తంత్ర మొదలైనవన్నీ మిళితమై ఉంటాయి. మొత్తం భారతీయ జీవన విధానం, సంస్కృతి, స్వేచ్ఛలకు అది ప్రతిబింబం. దట్టమైన అడవుల్లో మునిగిపోయిన ఈ అమూల్యమైన శిల్పసంపద గురించి మనకు బ్రిటిష్ వారే తెలిపారు. మతపరమైన భావోద్వేగాల కంటే మన భారతీయ సంస్కృతిలోని ఔన్నత్యానికి మనం ప్రాధాన్యత నీయాల్సిన అవసరం ఉన్నది. నిజానికి గవాయ్ వ్యాఖ్యలు సంచలనం కావాల్సిన అవసరం లేదు. కేసుల విచారణ సందర్భంగా న్యాయ మూర్తులు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తూనే ఉంటారు. అయోధ్య కేసులో విచారణ జరుగుతున్నప్పుడు శ్రీరాముడు కచ్చితంగా ఎక్కడ పుట్టారో చెప్పగలరా? రఘువంశానికి చెందినవారెవరైనా అక్కడున్నారా? ఆ ప్రాంతానికి దైవత్వం ఎందుకు ఆపాదిస్తున్నారు? అన్న ప్రశ్నలు వేశారు కాని అప్పుడెవరూ న్యాయమూర్తులను నిందించలేదు. శబరిమల కేసులో సుప్రీంకోర్టు భక్తి శ్రద్ధల విషయంలో లింగవివక్ష కూడదని స్పష్టం చేసింది.

# పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఆధార్ క్యాంపులు : పోస్టల్ ఇనస్పెక్టర్ బి.ఉపేంద్ర



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** మండలంలోని గజపతినగరం సబ్ డివిజన్ పరిధిలో జాతీయ పోస్టల్ వారోత్సవాలు సందర్భంగా ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పోస్టల్ ఇన్స్పెక్టర్ బి.ఉపేంద్ర మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8, 9 తేదీలలో సాయి గౌతమ్ పాఠశాలలో, 10, 11 తేదీలలో సురేష్ పాఠశాలలో, 13, 14 తేదీలలో గజపతినగరంలో ప్రత్యేకంగా ఆధార్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్లు పోస్టల్ ఇన్స్పెక్టర్ బి.ఉపేంద్ర విలేకరులకు తెలియజేశారు. ఈ ఆధార్ క్యాంపులో మొబైల్ నెంబర్ అప్డేట్, చిరునామా మార్పు, పుట్టిన తేదీ మార్పు, తదితర సేవలు అందిస్తున్నట్లు పోస్టర్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని సబ్ డివిజన్ పరిధిలోగలవారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.


# సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై మతోన్మాదుల దాడికి సిపిఐ(యం) ఖండన

### - సస్పెండ్ అయిన అడ్వకేట్ రాకేష్ కిషోర్ కఠిన చర్యలు తీసుకోవాలి : సిపిఐ(యం) డిమాండ్

**అమలాపురం, (రాజధాని వార్తలు):** సనాతన ధర్మానికి అవమానం జరిగిందన్న పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్పై మతోన్మాద అడ్వకేట్ రాకేష్ కిషోర్ అనే న్యాయవాది కోర్టులో అందరూ చూస్తుండగానే చెప్పు విసరటం దేశంలో నెలకొన్న దుస్థితికి అద్దం పడుతున్నది సిపిఎం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ పాలనలో మతోన్మాదులు అన్ని వ్యవస్థలను ఇప్పటివరకు ధ్వంసం చేస్తూ వచ్చారు. ఇప్పుడు బహిరంగంగా సనాతనధర్మ పరిరక్షణ పేరుతో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే చెప్పు విసరటం రాజ్యాంగానికి, దేశ ప్రజలకు అవమానం. ఇదే సనాతన ధర్మం అని ప్రధాన మంత్రి భావిస్తున్నారా అని ప్రశ్నించారు. జాతికి దీనిపై ప్రధాన మంత్రి జవాబు చెప్పాలి. సనాతన ధర్మం పేరుతో ప్రచారం చేస్తున్న పవన్ కళ్యాణ్ దీన్ని బలపరుస్తారా వ్యతిరేకిస్తారా కూడా చెప్పాలి అన్నారు. ఇలాంటి ఘటనలే సనాతన ధర్మం యొక్క అసలు రూపాన్ని వ్యక్తపరుస్తున్నది. కేవలం దళితుల నుండి ఉన్నత స్థాయికి ఎదిగిన గవాయ్‌లాంటి వారిని చూసి సహించలేక చేసిన అగ్రకుల మతోన్మాద చర్య. సిపిఐ (యం) భావిస్తుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. దోషులపై కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం



కాకుండా సనాతన ధర్మ వాదుల్ని అరికట్టాలని సిపిఐ (యం) డిమాండ్ చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ పై జరిగిన హేమమైన దాడిని ఖండిస్తూ రేపు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అమలాపురం గడియార స్తంభం సెంటర్ వద్ద సాయంత్రం 4.30గంటలకి నిరసన కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య వాదులు అంతా కూడా పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన మిత్రులు మీడియా ద్వారా తెలిపారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్ టి నాగ వరలక్ష్మి జిల్లా నాయకులు పితల రామచంద్రరావు తాడి శ్రీరామ్మూర్తి తదితరులు ఉన్నారు.



# అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు

**మనుబోలు, (రాజధాని వార్తలు):** మనుబోలు కోదండ రామాపురం దేవాంగుల వీధిలో వెలసి ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారికి అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు రంగు రంగు విద్యుత్ దీపాలు బాణాసంచా వెలుగులలో పోలేరమ్మ అమ్మవారు భక్తులందరికీ దర్శనమిచ్చింది అమ్మవారి దేవస్థానం వద్ద నవావరణ పూజ దేవి ఖడ్గమాలార్చన కుంకుమార్చన నిర్వహించి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య అమ్మవారు ఊరేగింపు ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా గందల్ల కృష్ణయ్య అన్నపూర్ణమ్మ వ్యవహరించారు. అమ్మవారి లడ్డును పొట్టి నాగేంద్ర 40 వేల రూపాయలకు పరిమళ సురేష్ అమ్మవారి పట్టు చీరను 21,000కి చల్లా వెంకటేశ్వర్లు డబ్బులు 17 వేల రూపాయలకు దక్కించుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# యువకుని హత్య కేసులో ఇద్దరు అరెస్ట్...!

### - సెల్ ఫోను, నగదు కోసమే హత్య

### - మీడియా సమావేశంలో డిఎస్పీ వెల్లడి

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం డివిజన్ పరిధిలోని తుని పట్టణంలో కలకలం రేపిన యువకుడి హత్య కేసును పోలీసులు చేదించారు. నిందితులను అదుపులోకి తీసుకుని మంగళవారం వివరాలు వెల్లడించారు. పెద్దాపురం డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ శ్రీహరి రాజు వివరాలు వెల్లడిస్తూ తుని రైల్వే ఫ్లైఓవర్ కింద యువకుడి మృతదేహం పడి ఉందన్న స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించినట్టు చెప్పారు. తీవ్ర గాయాలతో ఉన్న మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తును తుని పోలీసులు ప్రారంభించినట్టు ఆయన చెప్పారు. అయితే మృతదేహంపై ఉన్న గాయాల ఆధారంగా యువకునిది హత్యగా గుర్తించి డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంలతో దర్యాప్తు ప్రారంభించామన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో సిబ్బంది బృందాలుగా విడిపోయి దర్యాప్తు చేపట్టి నిందుతులను అరెస్ట్ చేసామన్నారు. అయితే చిత్తు కాగితాలు ఏరుకునే బొడ్డు సురేష్ (38), తత్రా ప్రసాద్ (29) అనే ఇద్దరు వ్యక్తులను హంతకులుగా నిర్ధారించారు.

**సెల్ ఫోను, నగదు కోసమే హత్య :**

నర్సీపట్నం మండలం ఎరకన్న పాలెంకు చెందిన తనార అప్పలనాయుడు (37) అనే యువకుడు ఈనెల 2వ తేదీ రాత్రి బస్టాండ్ వద్ద బస్ దిగి పొరపాటున బొడ్డు సురేష్ అనే యువకునిపై పాడబోగా సురేష్ అప్పల నాయుడును గట్టిగా త్రోసి వెయ్యడంతో అప్పలనాయుడు సెల్‌ఫోన్ క్రింద పడిపోగా దానిని సురేష్ తత్రా ప్రసాద్‌లు తీసుకుని వెళ్ళిపోతుండగా అప్పల



నాయుడు తన ఫోన్ ఇవ్వమని వెంటపడగా మరలా అతనిని త్రోసి వెయ్యడంతో ఫ్లై ఓవర్ క్రిందున్న రేకుల షెడ్డు వద్ద పడిపోగా అక్కడ ఉన్న ఇనుప రాడ్‌తో అప్పల నాయుడును ముఖంపై కొట్టి చంపి అతని వద్ద ఉన్న సెల్ ఫోన్, అతని జేబులో ఉన్న 500 రూపాయలు తీసుకుని వారు వెళ్లిపోయారన్నారు. అయితే సెల్ ఫోన్, డబ్బుల కోసం ఆశ పడి అప్పలనాయుడును ఇనుప రాడ్డుతో తలపై కొట్టి చంపినట్టు నిందితులు నేరం అంగీకటించినట్టు డీఎస్పీ శ్రీహరి రాజు వెల్లడించారు. ఈ మేరకు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచనున్నట్టు మీడియా సమావేశంలో తెలిపిన డీఎస్పీ తెలిపారు. కాగా హత్య కేసు చేదించడంలో కష్టపడిన సిఐలు చెన్న కేశవరావు, గీతా రామకృష్ణ, కృష్ణమాచారి, ఎస్ఐలు జగన్మోహన్, జె విజయ రాజులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ బిందు మాధవ్, డిఎస్పీ శ్రీహరిరాజులు అభిందించారు.

# ప్రధాన న్యాయమూర్తిపై దాడి - భారత రాజ్యాంగంపై దాడి

### - జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు అప్పల కొండ



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్‌పై మతోన్మాది అడ్వకేట్ దాడి చేయడానికి నిరసనగా జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ అన్నారు. మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీం ప్రధాన న్యాయమూర్తిపై దాడి భారత రాజ్యాంగంపై దాడిగా భావించి రాజ్యగంగానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కింద స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఒక దళిత మేధావి ఎదిగిన వ్యక్తి గవాయ్ అని ఆయన అన్నారు. అటువంటి వ్యక్తి పై మతోన్మాదులు సహించలేక సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేశారని, ఈ దాడి భారత ప్రజాస్వామ్యం రాజ్యాంగంపై దాడి చేసినట్లుగా భావిస్తున్నామని అప్పలకొండ అన్నారు. ఒక సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై ఇలాంటి దుశ్చర్య పాల్పడారంటే ఇక సామాన్య దళితులకు ఏ రక్షణ ఉంటుందో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. వెంటనే మత ఉన్మాది అడ్వకేట్ పై కఠిన చర్యలు తీసుకోవాలని వెంటనే ప్రధానమంత్రి స్పందించాలని భారత ప్రభుత్వం ఈ దుచ్చర్యను ఖండించాలని, ప్రజాస్వామిక వాదులు, రాజకీయ పార్టీ రాజకీయ నాయకులు, ఇటువంటి దాడులను తీవ్రంగా ఖండించాలి పేర్కొన్నారు. దాడికి పాల్పడిన అడ్వకేట్‌ను బార్ కౌన్సిల్ నుంచి శాశ్వతంగా తొలగించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానవా హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పల కొండ, కార్యదర్శి కుంచె నాని బాబు, కార్యవర్గ సభ్యులు జుత్తుక అప్పారావు పాల్గొన్నారు.


# కరపలో ఆశా వర్కర్స్ ఆందోళన

### - సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం



**కరప, (రాజధాని వార్తలు):** రాష్ట్ర వ్యాప్త ఆశా వర్కర్స్ సమగ్ర ఆందోళనల కార్యక్రమంలో భాగంగా మంగళవారం కరప మండల ఆశా వర్కర్స్ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్ నేతృత్వంలో ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని డిప్యూటీ తాసిల్దార్ దుర్గాప్రసాద్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో గర్భిణీ నమోదులను టార్గెట్‌గా పెట్టి ఒక్కో నెలలో నమోదు జరగకపోతే ఆశా వర్కర్స్‌పై అధికారులు ఒత్తిడి తెస్తున్నారని, ఇది అన్యాయం అని తెలిపారు. మాతా, శిశు మరణాలు తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం 1000 జనాభాకు ఒక ఆశా వర్కర్ నియమిస్తే, ఇప్పుడు వారికి డజన్ల కొద్దీ అదనపు సర్వేలు, పాఠశాల విధులు, పిహెచ్సీ కార్యకలాపాలు అప్పగిస్తున్నారని పేర్కొన్నారు. నాసిరకం మొబైల్ ఫోన్లు, పనిచేయని సిమ్ కార్డులు కారణంగా ఆన్లైన్ పనుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సొంత ఖర్చులతో రీచార్జీలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ జీతాలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అధికారుల ఒత్తిడితో రికార్డులు కొనుక్కుని పెట్టుకోవడం, రివ్యూల పేరుతో పీహెచ్ సిలకు పిలిపించడం వలన దారి ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాంటి సందర్భాల్లో టిఎ, డిఎలు చెల్లించాలని కోరారు. ఆశా వర్కర్స్ తరపున గుద్దిన ప్రధాన డిమాండ్లు:కనీస వేతనాలు తక్షణం చెల్లించాలి. కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ను ఆశా వర్కర్లుగా మార్పు చేయాలి, అప్పటివరకు సమాన వేతనాలు మరియు సౌకర్యాలు ఇవ్వాలి. అన్ని రకాల సెలవులు (జాతీయ, పండుగ, వారాంతపు, క్యాజువల్, మెడికల్) మంజూరు చేయాలి. దహన ఖర్చుల కోసం రూ. 20,000 చెల్లించాలి. 5జి మొబైల్స్, సిమ్ కార్డులు, నాణ్యమైన యూనిఫార్ములు అందించాలి. పీహెచ్ సీలకు హాజరవుతున్న ప్రతిసారి టిఎ, డిఎలు ఇవ్వాలి. శిక్షణ పొందిన ఆశాలకు భర్తీ సమయంలో ప్రాధాన్యత కల్పించాలి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కొత్త ఆశాల నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులచే చేయిస్తున్న అదనపు పనులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.వెంకటలక్ష్మి, కే.సత్య, వై.అనంతలక్ష్మి, ఎం.నాగరత్నం, సాయిలక్ష్మి, కే.ఎస్.లక్ష్మి, గంగభవానీ, తదితరులు పాల్గొన్నారు.

# ట్రెండింగ్లో కళ్యాణి, కృతి శెట్టి.. మెస్మరైజ్ చేస్తున్న బెల్లీ డాన్స్!




సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చిన తర్వాత ఏ విషయమైనా సరే క్షణాల్లో వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాజాగా అటు కళ్యాణి ప్రియదర్శన్ ఇటు కృతి శెట్టి ఒక్కసారిగా ట్రెండింగ్‌లోకి వచ్చేసారు. సడన్‌గా ఇద్దరూ కలిసి ట్రెండింగ్‌లోకి రావడానికి గల కారణం ఏమిటి? అని తెలిస్తే మాత్రం నిజంగా ఆశ్చర్యపోకమానరు. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం. అసలు విషయం లోకి వెళ్తే.. ఇటీవల లోకా చాప్టర్ 1: చంద్ర సినిమాతో సంచలన విజయం అందుకున్న కళ్యాణి ప్రియదర్శన్.. మరో యంగ్ బ్యూటీస్ కృతి శెట్టి, వామికా గబ్బి హీరోయిన్లతో కలసి తాజాగా నటిస్తున్న తమిళ చిత్రం జీని. రవి మోహన్ హీరోగా వస్తున్న ఈ చిత్రానికి అర్జునన్ దర్శకత్వం వహిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో వేల్స్ ఫిలిం ఇంటర్నేషనల్ బ్యానర్‌పై 25వ ప్రాజెక్టుగా రాబోతున్న ఈ చిత్రాన్ని డా. దాసరి కె. గణేష్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుపుకుంటుండగా.. తెలుగు, తమిళ్ , కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కాబోతోంది.. ఈ చిత్రానికి ఆస్కార్ విన్నర్ ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇదిలా ఉండగా తాజాగా ఈ సినిమా నుండి మొదటి పాట "అబ్ది.. అబ్ది" పాట విడుదలయ్యింది. ఈ పాట సోషల్ మీడియాలో విడుదలైన ఐదు నిమిషాలలోనే ఈ పాటలో నటించిన కళ్యాణి ప్రియదర్శన్, కృతి శెట్టి ట్రెండింగ్‌లోకి వచ్చేసారు. కారణం ఇక్కడ వీరు చేసిన బెల్లీ డాన్స్. రెడ్ కలర్ డ్రెస్ ధరించి తమ నడుము చూపిస్తూ.. కుర్రకారుకు హీటు పుట్టించేలా బెల్లీ డాన్స్‌తో అదరగొట్టేశారు. అటు రవి మోహన్ కూడా వీరిద్దరి డాన్స్ పెర్ఫార్మెన్స్‌కి పోటీగా తమ డాన్స్‌తో అలరించారు. ఇకపోతే కృతి శెట్టి, కళ్యాణి ప్రియదర్శన్ ఇద్దరూ కూడా ఈ బెల్లీ డాన్స్ మూమెంట్లను ఇక్కడ సులభంగా ప్రదర్శించినా.. దీని వెనుక కఠినమైన శిక్షణ తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ట్రెండింగ్‌లో నిలిచిన ఈ పాటపై కళ్యాణి ప్రియదర్శన్ స్పందిస్తూ.. "నేను నటిగా ఎప్పుడు చేయని పనులు కూడా చేయడానికి ఇప్పుడు సిద్ధం అవుతున్నాను. ఇది నాకు అతి పెద్ద సవాలుగా మారింది. ఈ పాట అలాంటి క్షణాలలో ఒకటి. మా దర్శకుడు దాని గురించి నాకు చెప్పినప్పుడు.. అతను మంచి వాణిజ్య సంగీత భాగాన్ని జీని సినిమాలో ఎంత చక్కగా తీర్చిదిద్దాడో చూసి ఆశ్చర్యపోయాను. మీరందరూ దానిని సినిమాలో చూసేవరకు నేను కూడా వేచి ఉండలేను. దాని వెనుక ఉన్న కారణాలు కూడా చాలా శక్తివంతమైనవి. ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డాము. ఖచ్చితంగా మీకు నచ్చుతుందని భావిస్తున్నాం" అంటూ తెలిపింది. మొత్తానికైతే జీని సినిమా కోసం అటు కళ్యాణి ప్రియదర్శన్ ఇటుకృతి శెట్టి ఇద్దరూ కూడా బెల్లీ డాన్స్‌తో అదరగొట్టేశారు. ముఖ్యంగా ఈపాటే ఇప్పుడు ఈ సినిమాకు మరింత ప్లస్‌గా మారనుంది అని చెప్పవచ్చు.

# ఎవరేమనుకున్నా పట్టించుకోను



ప్రముఖ నటి రష్మిక మందన్నా ఇప్పుడు పలు విషయాల్లో వార్తల్లో నిలుస్తున్నారు. వరుస సినిమాలతో బిజీగా ఉన్న రష్మిక ఇటీవలే టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండతో నిశ్చితార్థం చేసుకున్నారు. రష్మిక బాలీవుడ్‌లో ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో చేసిన థామా సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా గత కొంతకాలంగా తనపై వస్తున్న పుకార్లపై రెస్పాండ్ అయ్యారు.

అపార్థాల వల్లే పుకార్లు పుడతాయి రక్షిత్ శెట్టితో విడిపోయాక కన్నడ చిత్ర పరిశ్రమ తనను నిషేధించిందని కొంత కాలంగా వస్తున్న పుకార్లకు రష్మిక క్లారిటీ ఇచ్చారు. తనను ఏ ఇండస్ట్రీ బ్యాన్ చేయలేదని, కొన్నిసార్లు అపార్థాల వల్ల ఇలాంటి పుకార్లు పుట్టుకొస్తాయని తెలిపారు రష్మిక. ఇతరుల కోసం మనం జీవించకూడదని, మన పని మనం చేసుకుంటూ ముందుకెళ్లాలని రష్మిక అభిప్రాయపడ్డారు. రీసెంట్‌గా రిలీజై మంచి రెస్పాన్స్ తెచ్చుకున్న కాంతార1 సినిమాపై కూడా రష్మిక రెస్పాండ్ అవలేదని ఆమెపై విమర్శలు రాగా, ఆ విషయంలో కూడా రష్మిక క్లారిటీ ఇచ్చారు. ఏ సినిమా అయినా రిలీజైన వెంటనే తాను చూడలేనని, కాంతార కూడా కొన్ని రోజులు ఆగాకే చూశానని, సినిమా చూసిన తర్వాత చిత్ర యూనిట్ కు కంగ్రాట్స్ చెప్తూ మెసేజ్ చేశానని, వాళ్లు కూడా దానికి థ్యాంక్స్ చెప్పారని రష్మిక వెల్లడించారు. అన్ని విషయాలు అందరికీ తెలియవని, పర్సనల్ లైఫ్‌లో జరిగే ప్రతీ విషయాన్ని కెమెరా ముందుకు తీసుకురాలేమని, తాను కూడా అన్ని విషయాలను సోషల్ మీడియాలో షేర్ చేసుకునే పర్సన్‌ను కాదని, అందుకే జనాలు ఏమనుకున్నా పెద్దగా పట్టించుకోనని, తన యాక్టింగ్ గురించి ఆడియన్స్ ఏం మాట్లాడతారనేదే తనకు ముఖ్యమని, దాన్ని మాత్రమే తాను లెక్కలోకి తీసుకుంటానని రష్మిక స్పష్టం చేశారు. థామా సినిమా అక్టోబర్ 21న రిలీజ్ కానుండగా, ఆ తర్వాత నవంబర్ 7న ది గర్ల్ ఫ్రెండ్ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇవి కాకుండా రష్మిక పలు సినిమాలతో బిజీగా ఉన్నారు.

# సైలెంట్‌గా కానిచ్చేస్తున్న నాగవంశీ



యూత్‌ఫుల్ కామెడీ ఎంటర్టైనర్‌గా వచ్చిన మ్యాడ్ సినిమా బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా మంచి కలెక్షన్లను కూడా అందుకుంది. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ముఖ్య పాత్రల్లో తెరకెక్కిన ఈ సినిమా పెద్దగా హైప్ లేకుండానే వచ్చి బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. దీంతో మేకర్స్ ఈ సినిమాకు సీక్వెల్‌గా మ్యాడ్ స్క్వేర్‌ను తీశారు. మ్యాడ్ ఫ్రాంచైజ్‌లో మూడో సినిమాగా మ్యాడ్3 మ్యాడ్‌కు సీక్వెల్ గా వచ్చిన మ్యాడ్ స్క్వేర్‌కు మిక్స్డ్ రెస్పాన్స్ వచ్చినప్పటికీ, ఈ మూవీ కూడా కమర్షియల్‌గా మంచి సక్సెస్‌ను అందుకుంది. మ్యాడ్ సినిమాలో విష్ణు ఓయి క్యారెక్టర్ బాగా ఎలివేట్ అయింది. ఇంకా చెప్పాలంటే సినిమా మొత్తం ఆ పాత్ర చుట్టూనే తిరుగుతుంది. లడ్డూ మామ క్యారెక్టర్‌లో విష్ణు యాక్టింగ్ కూడా ఆడియన్స్ అందరినీ ఆకట్టుకుంది. మ్యాడ్ స్క్వేర్ క్లైమాక్స్‌లో ఆ సినిమాకు సీక్వెల్ ఉంటుందని మేకర్స్ ఆల్రెడీ క్లారిటీ ఇచ్చిన సంగతి తెలిసిందే. మ్యాడ్ క్యూబ్ (మ్యాడ్3) టైటిల్‌తో రానున్న ఈ మూవీ గురించి విష్ణు రీసెంట్‌గా ఇంట్రెస్టింగ్ విషయాన్ని వెల్లడించారు. విష్ణు నటించిన మిత్ర మండలి మూవీ అక్టోబర్ 16న రిలీజ్ కానున్న నేపథ్యంలో ఆ చిత్ర ప్రమోషన్స్‌లో మ్యాడ్3 గురించి ఆయన మాట్లాడారు. మ్యాడ్3 షూటింగ్ మొదలు ఆల్రెడీ మ్యాడ్3 షూటింగ్ మొదలైందని, త్వరలోనే ఈ మూవీకి సంబంధించిన అఫీషియల్ అప్డేట్ సోషల్ మీడియాలో కూడా రానుందని చెప్పారు. ఆల్రెడీ మ్యాడ్ ఫ్రాంచైజ్‌కు ఆడియన్స్‌లో మంచి హైప్, క్రేజ్ ఏర్పడ్డాయి.

వచ్చే ఏడాది సమ్మర్ టార్గెట్‌గా ఈ సినిమా రూపొందుతుందని, కళ్యాణ్ శంకర్ మ్యాడ్ 3ని మరింత ఎంటర్టైనింగ్‌గా తెరకెక్కిస్తున్నారని సమాచారం. మ్యాడ్, మ్యాడ్2 ను నిర్మించిన సితార ఎంటర్టైన్మెంట్స్ సంస్థలో నాగవంశీనే ఈ సినిమాను కూడా నిర్మిస్తున్నారు. అయితే వార్2 సినిమాతో తన కాన్ఫిడెన్స్ ఓవర్ కాన్ఫిడెన్స్ అయిందని విమర్శల పాలైన వంశీ కావాలనే ఈ సినిమాను సైలెంట్‌గా సెట్స్ పైకి తీసుకెళ్లారని అంటున్నారు.

# లవ్ స్టోరీ vs పోలీస్ థ్రిల్లర్.. మధ్యలో డిఫరెంట్ కాన్సెప్ట్..!




అక్టోబర్ మొదటి వారం అదే అక్టోబర్ 1, 2 తారీఖులలో దసరా ఫెస్టివల్ సందర్భంగా భారీ సినిమాలు రిలీజ్ చేశారు. అంతకుముందు వారం క్రితమే పవర్ స్టార్ ఓజీ రిలీజైంది. ఆ నెక్స్ట్ అక్టోబర్ 1న ధనుష్ ఇడ్లీ కొట్టు, 2న రిషబ్ శెట్టి కాంతారా చాప్టర్ 1 రిలీజైంది. కాంతారా 1 సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుంది. ఇక అక్టోబర్ మొదటి రెండు రోజుల్లోనే సినిమాలు రిలీజ్ కాగా రెండో వారం అంటే అక్టోబర్ 10న పెద్ద సినిమాల రిలీజ్‌లు ఏవి ప్లాన్ చేయలేదు. కానీ ఈ వీకెండ్ బాక్సాఫీస్ ఫైట్‌కి చిన్న సినిమాలు కొన్ని రంగంలోకి దిగుతున్నాయి. అందులో కానిస్టేబుల్ సినిమా ఒకటి ఉంది. వరుణ్ సందేశ్ లీడ్ రోల్‌లో తెరకెక్కిన సినిమా అది. ఈ సినిమా క్రైం థ్రిల్లర్‌తో పాటు కామెడీ కూడా ఉంటుందని తెలుస్తుంది. వరుణ్ సందేశ్‌కి అసలేమాత్రం మార్కెట్ లేదు అయినా కూడా కానిస్టేబుల్ సినిమా మీద చాలా నమ్మకంగా ఉన్నాడు. ఈ సినిమాతో పాటు కోమలీ ప్రసాద్, రక్షిత్ అట్లూరి కలిసి నటించిన శశివదనే రిలీజ్ అవుతుంది. అహితేజ నిర్మించిన ఈ లవ్ స్టోరీ చాలా కాలం వాయిదా పడుతూ వచ్చింది. ఫైనల్ గా ఈ వీకెండ్ థియేటర్ లో సందడి చేస్తుంది. ఈ సినిమాతో పాటు సైకలాజికల్ థ్రిల్లర్ అరి కూడా వస్తుంది. ఈ సినిమాలో కాస్టింగ్ కాస్త భారీగానే ఉంది. సాయికుమార్, వైవా హర్ష, అనసూయలాంటి వాళ్లు ఈ సినిమాలో నటించారు. ఈ సినిమాల ప్రమోషనల్ కంటెంట్ కూడా జస్ట్ ఓకే అనిపించేలా ఉన్నాయి. శశివదనే టీం తమ లవ్ స్టోరీ సంథింగ్ స్పెషల్ అంటూ ప్రమోట్ చేస్తున్నారు. కోమలి ప్రసాద్ హిట్ సీరీస్‌లతో కాస్త ఐడెంటిటీ తెచ్చుకుంది. ఈ 3 సినిమాల్లో ఏ సినిమాకు ప్రేక్షకులు తమ ఆమోద ముద్ర వేస్తారన్నది చూడాలి. ఐతే ఈమధ్య స్టార్ సినిమాలకు కూడా థియేటర్లు వెళ్లి చూసే పరిస్థితి కనిపించలేదు. ఆడియన్స్ అంతా కూడా ఈ సినిమా తప్పకుండా చూసేయాలి అనిపించే రేంజ్ ప్రమోషన్స్ చేస్తేనే థియేటర్ వైపు అడుగులు వేస్తున్నారు. రిలీజ్ కాబోతున్న ఈ వీకెండ్ సినిమాలకు బజ్ ఐతే నామమాత్రంగానే ఉంది. ఐతే రిలీజైన సినిమాల్లో చిత్ర యూనిట్ సిన్సియర్ ఎఫర్ట్ కనిపిస్తే మాత్రం ప్రేక్షకులు దాన్ని మౌత్ టాక్‌తో హిట్ చేస్తున్నారు. ముందు థియేటర్ లో సైలెంట్‌గా వచ్చినా సరే ఆడియన్స్ సూపర్ అనేలా చేస్తేనే అలాంటి సినిమాలు సక్సెస్ అవుతున్నాయి.

# సీజ్ అయిన అమౌంటును లోన్ యాప్ బాధితులకు తక్షణ సహాయానికై చర్యలు












**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ప్రప్రథమంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసు వారు సైబర్ క్రైమ్ ఇన్స్టంట్ లోన్ యాప్ కేసులో సీజ్ అయిన Cryptocurrency (USDT) ను ఇండియన్ కరెన్సీ లోకి మర్చి ఆ అమౌంట్ను లోన్ యాప్ బాధితులకి తక్షణ సహాయంకు చర్యలను తీసుకోవడం జరిగింది. విశాఖపట్నంలో సైబర్ క్రైమ్ గణాంకాలు ప్రకారం 317 లోన్ యాప్ బాధితులను గుర్తించడం జరిగింది అందులో సుమారు 100 మంది దాకా అధిక మొత్తంలో రుణాలు చెల్లించి డబ్బులు నష్టపోయి ఉన్నారు. సైబర్ క్రైమ్ ఇన్స్టంట్ లోన్ యాప్ కేసులో సీజ్ అయిన Cryptocurrency (USDT) ను ఇండియన్ కరెన్సీలోకి మార్చి, ఈ 48,59,072.40 లక్షల రూపాయలను లోన్ యాప్ బాధితులకి తక్షణ సహాయం కొరకు, లీగల్ ప్రాసెస్ ద్వారా అప్పగించుటకు గాను విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్,. కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ పర్యవేక్షణలో విశాఖపట్నం సిటీ సైబర్ క్రైమ్ పోలీసు వారు చర్యలు చేపట్టడం జరిగింది. ఆ యొక్క 48,59,072.40 లక్షల రూపాయలు లోన్ యాప్ బాధితులకి వాళ్ళ అకౌంట్లోకి లీగల్ ప్రాసెస్ ద్వారా, ఇదివరకే జమ చేయడం జరిగింది.

తదుపరి దర్యాప్తులో భాగంగా మరో 26 మంది బాధితులకు ఈరోజు 7,20,647/- లక్షల రూపాయలు లోన్ యాప్ బాధితులకి వాళ్ళ అకౌంట్లోకి లీగల్ ప్రాసెస్ ద్వారా చేయడం జరిగింది. రోజురోజుకి సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయి, ప్రజలలో ఎంతో అవగాహన కల్పిస్తున్న కూడా ప్రజలు ఇంకా, ఇంకా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతూ ఉన్నారు. సైబర్ నేరాలని అరికట్టడానికి మరియు వాటి మూలాలను ఛేదించడానికి విశాఖపట్నం పోలీస్ కమిషనర్, అదనపు జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, ఐపీఎస్ ఆధ్వర్యంలో విశాఖపట్నం సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు నిరంతరం పాటుపడుతున్నారు.

హెచ్చరిక:

దేశవ్యాప్తంగా ఇన్‌స్టెంట్ లోన్ యాప్‌కు సంబంధించిన నేరాలు రోజు రోజు కు పెరిగిపోతున్నాయి. కావున అనుమతి లేని ఆన్లైన్ లోన్ అప్స్ ద్వారా లోన్ తీసుకొని సైబర్ నేరగాళ్ల వలలో చిక్కవద్దని ప్రజలందరికీ విజ్ఞప్తి. మరియు ఎవరైనా సైబర్ నేరగాళ్ళు ఇచ్చే కమిషన్‌కు ఆశపడి బ్యాంక్ అక్కౌంట్స్ ఓపెన్ చేసి ఇచ్చిన, బ్యాంక్ అక్కౌంట్స్ సప్లై చేసిన మరియు బ్యాంక్ ఆఫీసర్స్ ఎవరైనా సరిగా వేరిఫై చేయకుండా కరెంట్ బ్యాంక్ ఖాతాలు తెరిచిన వాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక. సైబర్ క్రైమ్ పిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.in, లేదా టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా శ్రీ కమిషనర్ ఆఫ్ పోలీస్: 7995095799 వారికి కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలిపారు. ఎవరైనా సరే సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే, గోల్డెన్ అవర్ (Golden Hour)లో 1930 కి కాల్ చేసి గాని లేదా వెబ్‌సైట్ www.cybercrime.gov.in లో రిపోర్ట్ చేయడం ద్వారా పోగొట్టుకున్న డబ్బులని తిరిగి తెచ్చుకోవచ్చు. ఆలస్యం చేసినచో ఆ పోగొట్టుకున్న ఎమౌంటు 50 నుంచి 100 mule bank అకౌంట్ లోకి సైబర్ నేరస్తులు ట్రాన్సర్ చేయడం జరుగుతుంది, తరువాత అది వివిధ దేశాలకు క్రిప్టో కరెన్సీగా వెళ్ళిపోవడం జరుగుతుంది, అందువల్లన అక్కడ నుంచి వెనక్కి తెచ్చుకోవడం అనేది అసాధ్యంగా మారుతుంది.

# అందరి సహకారంతో ప్రశాంతంగా ముగిసిన సిరిమానోత్సవం

## - విజయనగరం జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్, ఐ.పి.ఎస్.








**విజయనగరం, (రాజధాని వార్తలు):** పట్టణంలో శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం అక్టోబరు 7 సాయంత్రం కన్నుల పండుగగా ముగిసింది. సిరిమానోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుశాఖ చేపట్టిన పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు, ముందస్తు భద్రత, జాగ్రత్తా చర్యలు సత్ఫలితాలిచ్చాయి. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ సిరిమాను వెంబడి మూడుసార్లు తిరిగి, శ్రేణులకు తగిన సూచనలు చేస్తూ, బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. సిరిమానోత్సవం ముగిసిన తరువాత భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రధాన కూడళ్ళులో బ్యారికేడ్లును ఒక క్రమ పద్దతిలో తొలగించి, వారు అన్ని మార్గాలలో వెళ్ళేందుకు అనుమతించారు. పోలీసుశాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలీసు సేవాదళ్ దివ్యాంగులు, వృద్ధులు, గర్భిణిలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విశేషమైన సేవలందించి, ప్రజల మన్ననలు పొందారన్నారు. అదే విధంగా ఆకతాయిల వేధింపులు లేకుండా, వారిపై నిఘా వేసి, అదుపులోకి తీసుకోవడం, మహిళలకు రక్షణ కల్పించడం సత్ఫలితాలిచ్చాయన్నారు. జేబు దొంగతనాలు, చైన్ స్నాచింగ్స్ జరగకుండా ఏర్పాటు చేసిన ప్రత్యేక క్రైం బృందాలు పట్టణంలోని రద్దీ ప్రాంతాల్లో కలియ తిరుగుతూ, అనుమానం ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వేలి ముద్రలను ఎం.ఎస్.సి.డి. డివైజ్లో పరిశీలించి, ఎటువంటి చెడు నడత లేదని నిర్ధారణ చేసుకున్న తరువాతనే వారిని విడిచి పెట్టడం కూడా సత్ఫలితాలిచ్చాయి. సిరిమానోత్సవం అనంతరం సిబ్బంది విధుల నుండి వెళ్ళిపోకుండా పోలీసు అధికారులు చర్యలు చేపట్టి, తమకు కేటాయించిన స్థానం వద్దనే ట్రాఫిక్ రెగ్యులేషన్కు ప్రత్యేక చర్యలను పోలీసుశాఖ చేపట్టడం కూడా సత్ఫలితాలిచ్చింది. సిరిమానోత్సవం సజావుగా, ప్రశాంత వాతావరణంలో ముగియుటకు అన్ని వర్గాల ప్రజల తమ వంతు సహకారాన్ని పోలీసుశాఖకు అందించారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు. విద్యుత్, అటవీ, ఆరోగ్య, మున్సిపల్, ఫైర్, రెవెన్యూ, దేవాదాయ మరియు ఇతర శాఖలు సమన్వయంతో పని చేసాయన్నారు. అదే కూడా విధంగా ప్రజలు, పాత్రికేయులు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర జిల్లాల నుండి వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బంది తమవంతు సహకారాన్ని పోలీసు శాఖకు అందించారని, వారందరికి జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్ అభినందించి, ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎటువంటి దొంగతనాలు జరగకుండా భక్తులను పోలీసు కంట్రోల్ రూం నుండి సిసి కెమెరాలను పరిశీలిస్తూ, ఎప్పటికప్పుడు సంబంధిత పోలీసు అధికారులను, ప్రజలను అప్రమత్తం చేయడం, పోలీసులు మఫ్టీలో పహారా కాయడం, అనుమానితుల వేలి ముద్రలను ఎం.ఎస్.సి.డి. పరికరాలతో చెక్ చేసి, వారు పాత నేరస్థులా? కాదా? అన్న విషయం నిర్ధారణ కావడంతో ఎటువంటి దొంగతనాలు జరగలేదు. అన్ని ముఖ్య కూడళ్ళులో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను తాత్కాలిక ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్కు అనుసంధానం చేయడంతో సిసి ఫుటేజులను కమాండ్ కంట్రోల్ నుండే విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు పర్యవేక్షించారు. సిసి కెమెరాల ఫుటేజులు పరిశీలించి, రద్దీని బట్టి, మార్గాలను మళ్ళించడం జరిగిందన్నారు. విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాధ్ జట్టి, జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్‌తోపాటు అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, చింతూరు అదనపు ఎస్పీ పంకజ్ కుమార్ మీనా, డిఎస్పీలు ఆర్.గోవిందరావు, జి.భవ్యరెడ్డి, ఎస్.రాఘవులు, ఎం.వీరకుమార్, ఈ.కోటిరెడ్డి, బి.సీతారాం, షేక్ షాబాజ్ అహ్మద్, పలువురు సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది బందోబస్తును పర్యవేక్షించి ఆయా ప్రాంతాలలో విధులు నిర్వహించే పోలీసు అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేయడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడగలిగామన్నారు. పోలీసుశాఖకు సహకరించిన జిల్లా ప్రజానీకానికి జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్ కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్ అబద్దాల స్టోరీలను నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు

## - మెడికల్ కాలేజీలను అడ్డుకుంటున్న జగన్ రెడ్డి - పీపీపీకి ప్రైవేటైజేషన్‌కు తేడా తెలియని వ్యక్తి జగన్ : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, గాజువాక, (రాజధాని వార్తలు):** అబద్ధం + అవి నీతి = జగన్ అన్న విషయం సాక్ష్యాధారాలతో సహా బట్టబయలు అయింది.. కన్నులు పొడుచుకున్నా భవిష్యత్తు కనిపించని గాఢాంధకారంలో చిక్కుకున్న జగన్, ఏ అబద్ధం అన్నా రక్షించలేక పోతుందా అనే ఆశతో అబద్ధాల తుపానులో ప్రజలను ముఖ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల కంటే ప్రతిపక్ష హోదా ముఖ్యమని అసెంబ్లీకి రాని పులివెందుల ఎమ్మెల్యేకు జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదు.. జగన్ రెడ్డి చేష్టలకు గురివింద కూడా సిగ్గుపడుతున్నాయి.. ప్రజలు ఛీ కొట్టిన అబద్దాలు వల్లె వేయడంలో ఏమాత్రం జగన్ తగ్గడం లేదు.. కేవలం అబద్దాలు చెప్పడానికే నెలకొకసారి తాడేపల్లి ప్యాలెస్‌లో వైసీపీ నేతలతో జగన్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేస్తున్నాడు.. జగన్ రెడ్డి అబద్దాలను వైసీపీ పార్టీ నాయకులు ఛీ కొడుతున్నారు.. మంగళవారం తాడేపల్లి ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన వైసీపీ పార్టీ సమావేశంలో జగన్ అబద్దాలే అజెండాగా మాట్లాడం సిగ్గుచేటు.. జగన్ రెడ్డి పాలనలో మద్యం తాగిన వారు నరాల వ్యాధి, కిడ్నీ వ్యాధులు, కాలేయం వ్యాధులతో 30 వేల మంది పేదలు మరణించారు. అలాగే విషపూరిత మద్యం వల్ల రాష్ట్రవ్యాప్తంగా 35 లక్షల మంది ఆరోగ్యాల ధ్వంసమయ్యాయు. జే బ్రాండ్ల మద్యంలో విషపూరిత పదార్థాలు ఉన్నట్టు చెన్నై, బెంగళూరుతోపాటు అమెరికాలోని ప్రముఖ ల్యాబ్‌లు నిర్ధారించింది.. జే బ్రాండ్ మద్యంతో పేదల ప్రజల ప్రాణాలు తీసిన జగన్ అండ్ కో మద్యంపై మాట్లాడటం సిగ్గుచేటు.. కమీషన్లకు కక్కుర్తిపడి నాసిరకం మద్యం మహిళల తాళిబొట్లు తెంచింది మీరు కాదా? గత 5 ఏళ్లు మద్యం పాపుల్లో డిజిటల్ పేమెంట్లు లేకుండా చేసి వేల కోట్లు దోచుకున్నారు.. వైసీపీ హయాంలో రూ. 3,500 కోట్ల కుంభకోణం జరిగినట్టు సిట్ నిర్ధారించింది వాస్తవం కాదా..? జగన్ రెడ్డి మద్యం రేట్లను 150 శాతానికి పైగా పెంచి తాడేపల్లి ప్యాలెస్ ఖనాజా నింపుకున్నాడు. జగన్ రెడ్డి హయాంలో డిజిటల్ పేమెంట్లు లేకుండా 99.38 శాతం లావాదేవీలు క్యాష్ అండ్ క్యారీ మాత్రమే జరిపారు. గత ఐదు సంవత్సరాల పాటు మద్యంలో నాణ్యతను గాలికి వదిలేసి నేడు సిగ్గులేకుండా అబద్దాలు చెబుతున్నాడు.. గతంలో కల్తీ మద్యం కారణంగా జంగారెడ్డి గూడెంలో ఏకంగా 27 మంది ప్రాణాలు కోల్పోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని పూర్తిగా నిషేధించాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా ఈఎన్ఏని 13 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నాం. విస్కీ, బ్రాందీ, జిన్, వోడ్కాను 9 రకాలుగా పరీక్షిస్తున్నాం. రమ్ 9 రకాల పరీక్షలు, బీర్ ఏడు రకాల పరీక్షలు నిర్వహిస్తున్నాం. శాంపిల్ పరీక్షలను ముడి సరుకు, బ్లెండ్, బాటిలింగ్ సహా డిపోల్లో కూడా పరీక్షలు చేస్తున్నాం. మద్యం ఏ స్థాయిలో కూడా కల్తీ అయ్యేందుకు ఆస్కారం లేకుండా డిస్టిలరీలు, డిపోలు, మద్యం షాపులు, బార్లలో కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, శాంపిళ్లను సేకరించి పరీక్షిస్తున్నాం.

**మెడికల్ కాలేజీలను అడ్డుకుంటున్న జగన్ రెడ్డి :**

జగన్ అసమర్థ పాలన వలన రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలకు గ్రహణం పట్టింది. కేంద్ర ప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేదని.. జగన్ ఇప్పుడు విమర్శలు చేస్తున్నారు. పాడేరులో మెడికల్ కళాశాలను కూటమి ప్రభుత్వంలో పూర్తి చేయడం జరిగింది. ఇప్పుడు మెడికల్ కాలేజీలు పర్యటనలు అంటూ జగన్ కొత్త డ్రామాకు తెరలేపాడు.. జగన్ రెడ్డి చేసిన పాపాలు మెడికల్ కాలేజీలకు శాపాలుగా మారాయి. పీపీపీకి ప్రైవెటైజేషన్‌కు తేడా తెలియకుండా జగన్ మాట్లాడుతున్నాడు. వైద్య విద్యను రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఉత్తరాంధ్ర మెడికల్ కాలేజీలకు గత 5 ఏళ్లలో రూ. 200 కోట్లు కూడా ఖర్చు చేయలేదు కానీ...రుషి కొండ ప్యాలెస్‌కు మాత్రం రూ. 500 కోట్లు ఖర్చు పెట్టింది నిజం కాదా..? జగన్ రెడ్డి విలాసవంతంపై ఉన్న శ్రద్ద వైద్య కళాశాల నిర్మాణంపై లేదు.. వివేకానందరెడ్డిని హత్య చేసి నెత్తుటి మరకలు తుడిచేసి, సాక్ష్యాధారాలను చెరిపేసి, శవానికి కుట్లు వేసి ఆయన మరణానికి కారణం గుండెపోటు అని ప్రచారం చేసిన జగన్నాటక సూత్రధారులకు, మెడికల్ కాలేజీలు కట్టకుండానే కట్టినట్లు ప్రచారం చేసి ప్రజలను నమ్మించాలని చూడటంలో ఆశ్చర్యం ఏముంది? జగన్ రెడ్డి ఎన్ని అబద్దాలు స్టోరీలు చెప్పిన మరోసారి నమ్మడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరు.

# ఎస్పీ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**కొత్తగూడెం, (రాజధాని వార్తలు):** జిల్లా ఎస్పీ కార్యాల యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఆర్ఐలు సుధాకర్, లాల్ బాబు, కృష్ణారావు మరియు కార్యాలయ ఏవో మంజ్యా నాయక్ మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని దీపావళి సామాన్లు పట్టుకున్న పోలీసులు



**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలం పట్టణంలోని సీతారాం నగర్ కాలనీ గ్యాస్ గోడౌన్ ప్రక్కన ఓ గోడంలో అనుమతులు లేకుండా దీపావళి సామాన్లు ఉంచారు పోలీసుల కు అందిన సమాచారం మేరకు తనిఖీ నిర్వహించగా సుమారు రెండు లక్షల పైచిలుకు దీపావళి సామాన్లు దొరికాయి ఈ దీపావళి సామాన్లు ఎటువంటి అనుమతులు లేకుండా చతిస్గడ్ రాష్ట్రం నుంచి దిగుమత్తు చేసుకున్నట్లుగా సమాచారం భద్రాచలం పట్టణంలో దీపావళి సామాన్లు అనుమతులు లేకుండా తీసుకురావడం పట్ల స్థానిక ప్రజలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు చాకచక్యంగా సమాచారం మేరకు అనుమతులు లేకుండా భద్రపరచిన దీపావళి సామాన్లను పట్టుకోవడం పట్ల పోలీసులను పలువురు పట్టణ ప్రజలు ప్రశంసలు తెలిపారు.

# ఓబీ కంపెనీలలో పూర్తిస్థాయి రక్షణ సూత్రాలు అమలు చేయాలి

## - ఫిట్నెస్ యంత్రాలనే నడపాలి - ప్రజాస్వామిక పద్ధతిలో నాయకులకు పాత్రికేయులకు సందర్శనకు అనుమతి ఇవ్వాలి : కర్నే బాబురావు డిమాండ్


**మణుగూరు, (రాజధాని వార్తలు):** మణుగూరు ఏరియాలో పని చేస్తున్న ఓబీ కంపెనీలలో పూర్తిస్థాయి రక్షణ సూత్రాలు అమలు చేయాలని ఫిట్నెస్ అయిన యంత్రాలను మాత్రమే నడిపేలా చూడాలని ప్రజాస్వామ్య పద్ధతిలో కార్మిక సంఘాల నాయకులు గాని పాత్రికేయులు గాని సమస్య ఉన్నప్పుడు ఆయా ప్రాంతాలను సందర్శించే విధంగా సింగరేణి యాజమాన్యం చర్యలు చేపట్టాలని కోరుతూ సామాజిక సేవకులు కర్నే బాబురావు మంగళవారం నాడు ఏరియా సేఫ్టీ ఆఫీసర్ డి.వెంకట రామారావుకి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ మల్లెపల్లి ఓసిలో ఇటీవల మట్టి వెలికితీత పనుల కాంట్రాక్ట్ పొందిన గౌరవ్ ఓబి కంపెనీ పూర్తి స్థాయి కండిషన్లో ఉన్న భారీ యంత్రాలను ప్రవేశపెట్టాల్సి ఉంది అందుకు విరుద్ధంగా సర్వేడ్ ఆఫ్ అయిన యంత్రాలను, మరమ్మతులకు వచ్చిన యంత్రాలను ప్రవేశపెట్టి వాటికి ఎలాంటి



ఫిట్నెస్ లేకుండా క్వారీలో నడుపుతున్నారని ఫలితంగా అట్టి యంత్రాలు క్వారీలో ఎక్కడ పడితే అక్కడే ఆగిపోతున్నాయి నడవడానికి మొరాయిస్తున్నాయన్నారు వాటిని గ్యారేజీకి తరలించాలంటే కొన్ని గంటల సమయం పడుతోంది వేరే వెహికల్ పెట్టి లాగించుకొని పోవాల్సిన పరిస్థితి కండిషన్లో లేని యంత్రాలను నడిపే ప్రయత్నంలో భాగంగా ప్రమాదాలకు కూడా అవకాశం ఉంది ఈ అంశంపై యాజమాన్యం తక్షణ విభాగం ఆధ్వర్యంలో తనిఖీ కార్యక్రమం ఏర్పాటు చేయాలని కోరుతున్నాను అదేవిధంగా గౌరవ్ ఓబి కంపెనీ దగ్గరకి కార్మిక సంఘాలు యూనియన్ లీడర్లు జర్నలిస్టులు సందర్శనకు వెళితే గేటు వద్ద సెక్యూరిటీ గార్డులు అన్ని సరిగా ఉంటే గౌరవం ఓబి యాజమాన్యానికి ఎందుకు అంత ఉలుకు అనేది అర్థం కావడం లేదు దయచేసి అలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ప్రజాస్వామ్యక పద్ధతుల్లో ఎవరికి ఇబ్బంది కలిగించకుండా చూసే విధంగా గౌరవ ఓబి కంపెనీ యాజమాన్యానికి తగు ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరారు. గౌరవ్ ఓబి కంపెనీలో కండిషన్లో ఉన్న భారీ యంత్రాలను, వాహనాలను మాత్రమే అనుమతించాలి రక్షణ విభాగం ఆధ్వర్యంలో అన్ని యంత్రాలను తనిఖీ చేయాలి మెడికల్ విటిసి సంబంధిత యంత్రాలపై శిక్షణ లేకుండా ఎవరిని అనుమతించరాదు వీటికి శిక్షణ సమయంలో డ్యూటీలకు అనుమతించరాదు డీజీఎంఎస్ గైడ్ లైన్స్ మరియు కోల్ మైన్స్ రెగ్యులేషన్ ప్రకారం (సి ఎం ఆర్)సేఫ్టీ డిపార్ట్మెంట్ అధికారులు హాల్ రోడ్లను, వ్యక్తిగత రక్షణ పరికరాల ధరింపు, మద్యపానం, ఇతర మత్తు పదార్థాల సేవింపు, సీట్ బెల్ట్ ధరింపు, సెల్ ఫోన్ డ్రైవింగ్పై అవగాహన, అగ్ని ప్రమాదాలు, ప్రాథమిక వైద్యం, క్యాంటీన్లో పరిశుభ్రతను రక్షణ సూత్రాలు అమలు లైటింగ్ మరియు గ్యారేజీలో ప్రతిరోజు రక్షణ తనిఖీ నిర్వహించాలి, ఎండి ఆదేశానుసారం ప్రతిరోజు ఎస్ఓపి కార్యక్రమం రక్షణ ప్రతిజ్ఞ క్రమం తప్పకుండా నిర్వహించాలి దీనిపై అధికారుల మరియు హెడ్ ఓవర్ మెన్ల పర్యవేక్షణ తప్పకుండా ఉండాలి రిజిస్టర్లలో నమోదు చేయాలి ఏరియా సేఫ్టీ ఆఫీసర్ కూడా వారానికి ఒకసారి తనిఖీ నిర్వహించాలి అని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.

# ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానును దర్శించుకున్న మన సిరమ్మ







**విజయనగరం, (రాజధాని వార్తలు):** విజయనగరంలోని స్థానిక హుకుంపేటలో గల శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైసీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త గౌ.మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొని పైడితల్లి అమ్మవారిని దర్శించి అమ్మ వారికి పట్టువస్త్రంలను సమర్పించి ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయ పూజారి బంటుపల్లి వెంకటరావు ఆశీర్వచనం తీసుకున్నారు.

తదనంతరం అక్కడ ఏర్పాటు చేసిన పైడితల్లి అమ్మవారి ప్రసాదంను భక్తులకు స్వయంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానిక ముఖ్య నాయకులు,చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆంధ్రా నుండి ఇసుక తెలంగాణకు అక్రమంగా తరలింపు








**ఎటపాక, (రాజధాని వార్తలు):** ఎటపాక మండలం గుండాలలో ఉన్న ఇసుక ర్యాంపు నుండి ఇసుక నీ తరలించి ఆంధ్రా చివరి ప్రాంతం మేడివాయి గ్రామంలో పగలు అంత డంప్ చేసుకొని అక్రమంగా తెలంగాణ ప్రాంతంకి తరలిస్తున్నారు ఈ అక్రమం అధికారుల కనుసన్నలలో జరుగుతుంది గతంలో అధికారులకు ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది అయినా ఎవ్వరు పట్టించుకోలేదు ఈరోజు ఎమ్మార్వోకి వినతిపత్రం అందించడం జరిగింది. కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చేవారు ఎంతటి వారైనా సరే ప్రభుత్వం వదిలిపెట్టదు అని జనసేన పార్టీ నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్య క్షుడు మారసు గంగాధర్, యూత్ ప్రెసిడెంట్ కొమ్ము వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు గోవింద్ వెంకట్, ఎడ్ల లోకేష్, మండల కమిటీ సభ్యుడు రాపోలు కుమార్ స్వామి పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గం పెద్దాపురం

## - అల్లూరి విగ్రహావిష్కరణలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలోనే మోడల్ నియోజక వర్గంగా పెద్దాపురం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. సామర్లకోట పట్టణంలోని బలుసుల పేటలో నూతనంగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ, రూ. 20 లక్షలతో నిర్మించే కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన కార్యక్రమాలు మంగళవారం ఘనంగా జరిగాయి. మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పెద్దాపురం నియోజక వర్గాన్ని ఎమ్మెల్యే చిన రాజప్ప ఎంతో అభివృద్ధి పరుస్తున్నట్టు చెప్పారు. తనను ఆయన నిధులు కావాలని కోరాగా ఆయన ఏమి చేసినా మంచి అభివృద్ధి కోసమే అడుగుతారని తెలిసిన వానిగా అడిగిన నిధులు కేటాయిస్తున్నట్టు చెప్పారు. రానున్న రోజుల్లోనూ తన సహకారం ఇదేవిధంగా ఉంటుందని, అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే రాజప్పను ప్రోత్సాహించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజప్ప మాట్లాడుతూ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వంలో విద్యావంతులైన ఎంపీ ఉదయ్ కుమార్, అభివృద్ధిని కాంక్షించే డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబులు పెద్దాపురం నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో చేయూతనిస్తున్నట్టు చెప్పారు. వీరి సహకారంతో నియోజకవర్గన్ని అన్ని విధాల అభివృద్ధి పరుస్తున్నట్టు చెప్పారు. డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్లు ఎలాంటి రాజీ లేకుండా ప్రజ లకు సంక్షేమ పాలన అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్టు చెప్పారు. వీరి పాలనలో రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. కాగా ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన అల్లూరి విగ్రహాన్ని వారు ప్రారంభించడంతో పాటు కమ్యూనిటీ హాలు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ, తహసీల్దార్ కే.చంద్ర శేఖర్ రెడ్డి, కూటమి పార్టీ నాయకులు బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, అడబాల కుమారస్వామి, బలుసు వాసు, సరోజ వాసు, కౌన్సిలర్ నేతల హరిబాబు, నూనె రామారావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అందుగుల మణి కుమారి, జార్జి చక్రవర్తి, మంచెం సాయిబాబు, కాళ్ళ రవీంద్ర, గుడాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లేని, కల్తీ ఆహారం సరఫరా చేస్తే కఠిన చర్యలు

## - ఏకకాలంలో 200 ప్రదేశాలలో విస్తృత తనిఖీలు - ఇది ఆరంభం మాత్రమే అన్న జెసి - హెూటళ్ళు, రెస్టారెంట్లలో కచ్చితంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలి





**అమలాపురం, (రాజధాని వార్తలు):** రెస్టారెంట్లు, హెూటల్స్, ఆహార తయారీ సంస్థలలో కల్తీ, నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతి హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ హెూటల్స్, రెస్టారెంట్లు, ఆహార తయారీ వ్యాపా రాలలో విపరీతమైన కల్తీ, నాణ్యత లోపం, నిల్వ సరుకుల సరఫరా జరుగుతుందని వెల్లువెత్తుతున్న ఫిర్యాదులపై జిల్లా యంత్రాంగం తీవ్రంగా స్పందించి జిల్లాలోని ఆహార తయారీ కేంద్రాలలో తనిఖీకి చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. జెసి ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ నేతృత్వంలో జిల్లాలోని ఏడు ముఖ్యమైన పట్టణాల్లో పౌరసరఫరాల శాఖ, ఆహార భద్రత శాఖ, తూనికల కొలతల శాఖల ఆధ్వర్యంలో సంయుక్త తనిఖీలు నిర్వహిస్తున్నారు. దాదాపు 200 ప్రదేశాల్లో ఏకకా లంలో జరిగిన తనిఖీల్లో గుర్తించిన అనేక లోపాలపై తక్షణ కట్టిన చర్యలు చేపట్టారు. జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ ఎక్కడా ఆహార కల్తీ గాని, నాణ్యతలేని ఆహారాన్ని, అనారోగ్యాన్ని కలిగించే ఆహారాన్ని సరఫరా చేయడాన్ని సహించబోమని ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని హెచ్చరించారు. ఈ విధమైన తనిఖీలు విస్తృతంగా చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. అన్ని హెూటల్స్ రెస్టారెంట్లు, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సూచిం చిన నియమాలను తప్పక పాటించాలన్నారు. కొన్ని చోట్ల ఈ నిబంధనలు పాటించకపోవడం వల్ల ఆహారం కల్తీ జరగడం లేదా నాణ్యత తగ్గడం జరుగు తుందని ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ఆయా యజమాన్యాలు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిల్వ, కాలం చెల్లిన పదార్థాలు, హానికర పదార్థాలు ఆహార తయారీలో వినియోగించరాదన్నారు.నాణ్యత నియంత్రణ కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలకు ఆయా యాజమాన్యాలు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే ఆహార కల్తీలో ఫుడ్ సేఫ్టీ, తూనికలు కొలతలు విషయంలో తూనికలు కొలతల శాఖ జరిమానాలు విధించడం తోపాటుగా లైసెన్స్ రద్దు వంటి చర్యలు తప్పవన్నారు. భద్రతతో కూడిన ఆహారం అందించకపోతే వ్యాపారాలను పూర్తిగా రద్దు చేయాలన్నారు. ఈ తనిఖీలలో జిల్లా తూనికల కొలతల అధికారి విశ్వేశ్వరరావు, జిల్లా ఆహార భద్రత అధికారి రామయ్య, పౌరసరఫరాల శాఖ ఉప తాసిల్దార్లు పాల్గొన్నారు.

RAJADHANI CLASSIFIEDS Ad. Call
9440662699, rajadhanivartalu.com

EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్శిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్శిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞాననందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లూబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699

# సుప్రీంకోర్టు న్యాయమూర్తికి తప్పని కులవివక్ష

## - కోర్టు హాలులోనే దళిత చీఫ్ జస్టిస్ గవాయ్‌పై బూటుతో కొట్టడానికి మనువాది యత్నం

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మానవత్వం తలదించుకునేలా భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన జస్టిస్ బి.ఆర్.గవాయ్ పై కోర్టులోనే సోమవారం దాడి జరిగింది. అదే కోర్టులో న్యాయ వాదిగా ఉన్న రాకేష్ కిషోర్ ఆయన కాలు బూటును న్యాయ మూర్తి మీదకు విసిరే యత్నం చేశారు. బెంచ్ మీదకు దూసుకెళ్లే ప్రయత్నించే సరికి తోటి న్యాయవాదులు ఆపారు. సనాతన ధర్మంపై విమర్శిస్తే సహించ బోమంటూ కేకలు వేశాడు. మీడియా లో వచ్చిన కథనాల ప్రకారం ఖజురాహో గుడిలో విష్ణుమూర్తి విగ్రహం ముఖ భాగం పాడైంది కాబట్టి, ఆ విగ్రహం మార్పు కోసం ఆ లాయర్ సుప్రీం కోర్టులో వాదిస్తున్నారు. దానికి భారత పురావస్తు శాఖ నుండే అనుమతులు తీసుకోవాలి తప్ప కోర్టు నుండి కాదని సదరు న్యాయ మూర్తి చెప్పినట్టు తెలుస్తోంది. ఇంకా రెట్టించి వాదిస్తున్న క్రమంలో అది ఆ దేవుడిని అడగండి అని ఆ న్యాయమూర్తి అన్నట్టు ప్రచారం అవుతుంది. ఇవన్నీ అటు ఉంచితే ఒక ప్రధాన న్యాయమూర్తి పైకి బూటు తీసుకునే కొట్టడా నికి ముందుకు రావటమంటే రాజ్యాంగం ఈ దేశంలో ఉందా లేదా అనే అనుమానం కలుగుతుంది. అక్కడితో ఆగకుండా రిజర్వేషన్ వర్గాలను అవమానించే విధంగా ఆ జస్టిస్ చెంపలపై చెప్పులతో కొడుతున్నట్టు మెడలో ముంత వేలాడ దీసిన్నట్టు (పాత రోజుల్లో అతి సూద్రులకు మూతికి ముంత, మొలకు చీపురు కట్టిన మాదిరిగా) మనువాదులు వీడియోలు చేసి సోషల్ మీడియా లో ప్రచారం చేస్తున్నారు. ఆ స్థానంలో ఆధిపత్య కులానికి చెందిన



సిజెఐ ఉండి ఉంటే అలా జరిగేది కాదు. ఇదంతా ఒక పథకం ప్రకారం జరుగుతుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. భారత అత్యున్నత న్యాయస్థానం ఒక బ్రాహ్మణ అగ్రహారాన్ని తలపిస్తూ ఉంది. ఒకనాడు ఆ న్యాయస్థానాల్లో 27 మంది జడ్జీలు ఉంటే దాదాపు 25 మంది వరకు బ్రాహ్మణ కులానికి చెందిన జడ్జీలుగా ఉండేవారు. దీనిపై అనేక వర్గాల నుండి తీవ్రమైన విమర్శలు రావడంతో కొద్దిపాటి మార్పులు చోటుచేసుకుని ఒకరిద్దరూ ఎస్సీలకు, బీసీలకు అవకాశాలు లభించాయి. ఆ నేపథ్యంలో తొలి సారిగా గతంలో బాలకృష్ణన్, ఇప్పుడు బి. ఆర్. గవాయ్ కు ప్రధాన న్యాయమూర్తి పదవి అధిరోహించే అవకాశం మెరిట్ ప్రాతిపదిన మీదనే లభించింది. దీన్ని సహించలేని మనువాదులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. దానికి తోడు ఆయన కరుడుగట్టిన హిందుత్వ వాది కాదు. రాజ్యాంగాన్ని పక్కకు పెట్టి మనువాదులకు తలొగ్గి పలువురు జడ్జీలు ఇచ్చిన తీర్పులను గత 11 ఏళ్లుగా సుప్రీంకోర్టుల్లో చూసాం. ఇదే తీరు కొనసాగాలనే తలంపే ఎలాం టి దాడులతో దారి తీస్తుంది. దళిత, బహుజనులు పాలిం చడానికి, తీర్పులు ఇవ్వటానికి, ఆస్తి, సమాన గౌరవం కలిగి ఉం డటానికి వీల్లేదని మనుధర్మ శాస్త్రం చెబుతోంది. అదే అధర్మం కొనసాగాలని బిజెపి, ఆర్ఎస్ఎస్ మనువాదుల ఆరాటం. దానికి ఎక్కడ చుక్కెదురవుతుంతో అక్కడ తట్టుకోలేని పరిస్థితి ఉంది. భారత రాజ్యాంగంలోని అధికరణ 16(4) ప్రకారం సుప్రీంకోర్టు సిబ్బంది నియమకాల్లోనూ రిజర్వేషన్ ఉండాలని జస్టిస్ బి.ఆర్. గవాయ్ ఇటీవల తీర్పునిచ్చారు. అంటే స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు, రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్లయినా అక్కడ సిబ్బంది నియమకాల్లోనూ రిజర్వేషన్లకు స్థానం లేదంటే ఎంత దారుణంగా పాలన ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి తీర్పులు మనువాదులకు కంట కింపుగా మారాయి. దానికి తోడు ప్రధాన పీఠంపై ఒక దళితుడు కూర్చోవడం, ఆ పీఠం అపవిత్రమైనట్టుగా మనువాదులకు ఒకాటే బాధ. ఉన్నత న్యాయస్థానాల్లో రిజర్వేషన్లు లేవు: న్యాయమూర్తుల నియామకాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేవలం జిల్లా కోర్టుల వరకు మాత్రమే రిజర్వేషన్ విధానము ఉంది. ఆపై ఉన్న హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియమకాల్లో రిజర్వేషన్ విధానం లేదు. అన్ని ప్రభుత్వ రంగాల్లో రిజర్వేషన్లు ఉన్నప్పుడు ఉన్నత న్యాయస్థానాల్లో రిజర్వేషన్స్ లేకుండా ఆయా సామాజిక వర్గాలను అక్కడకు రానీయకుండా ఆధిపత్య కులాలు చేశాయి. దాన్ని ఎదుర్కొంటూ ముళ్ల కంచెలను దాటు కుంటూ ప్రతిభ ఆధారంగానే ఒకటి.. అర కింది కులాల వారు పై వరకు చేరుతున్నారు. అది కూడా సహించలేని పరిస్థితి నెలకొంది. దీనిపైన గతంలో మాజీ రాష్ట్రపతి కె.ఆర్ నారాయన్ పదవిలో గట్టిగానే స్పందించారు.

ఉన్నత న్యాయస్థానాల్లోనూ రిజర్వేషన్ విధానం ఉండాలని గట్టిగా మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్. అంబే ద్కర్ కూడా రిజర్వేషన్ రిజర్వేషన్ విధానాన్ని కేవలం ఉద్యోగ హక్కు వరకు మాత్రమే ఆలోచించలేదు. పాలనా వ్యవస్థలో ఎస్సీ, ఎస్టీ భాగస్వామ్యం ఉ ంటే సమ న్యాయం దక్కుతుందని భావించి రిజర్వేషన్లను ప్రాతినిధ్యం కోణం నుండి ఆయన చూశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు, విధానాలు రూపొందించేట పుడు అవి రాజ్యాంగబద్ధంగా ఉన్నాయో.. లేవో.. సమీక్షించే అధికారం ఉ న్నత న్యాయస్థానాలకు మాత్రమే ఉంది. నూటికి 90 శాతంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనారిటీలకు న్యాయం జరగాలంటే వారి ప్రాతినిధ్యం హైకోర్టు,సుప్రీంకోర్టులలో ధమాషా ప్రాతిపదికన ఉండాలి.

అది కూడా రాజ్యాంగబద్ధం. 1990లో ఓబీసీలకు మండల్ కమిషన్ ద్వారా విద్య, ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్ల ప్రతిపాదన ముందుకు వచ్చినప్పుడు దాని వ్యతిరేకంగా ఎంతటి దారుణాలు జరిగాయో చూసాం. అప్పటి సుప్రీంకోర్టులో ఉన్న దళిత సామాజిక వర్గానికి చెందిన జస్టిస్ రామస్వామి ఓబీసీలకు రిజర్వేషన్లు 25శాతం ఖరారు చేస్తూ తీర్పునిచ్చారు. ఈ తీర్పును అధిపత్య కులాలు జీర్ణించు కోలేకపోయాయి. ఆ తీర్పు దేశంలోని ఓబిసి లకు ఎంతో ఊతమిచ్చింది.



# త్వరలో బిజెపి కార్యాలయం ప్రారంభం బిజెపి మండల అధ్యక్షులు వాసిరెడ్డి

**మనుబోలు, (రాజధాని వార్తలు):** మండల కేంద్రమైన మనుబోలులో బిజెపి కార్యాలయం త్వరలో అట్టహాసంగా ప్రారంభించనున్నామని బిజెపి మండల అధ్యక్షుడు వాసిరెడ్డి రామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక కోదండరాంపురంలోని న్యూ బిల్డింగులు కార్యాలయ ప్రారంభం జిల్లా నేతలచే ప్రారంభించి బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజ లకు అందుబాటులో ఉండి సేవలు అందించనున్నామని పేర్కొ న్నారు తనపై ఎంతో నమ్మకంతో పార్టీ అధిష్టానం బాధ్యత అప్ప చెప్పిందని బాధ్యతను సక్రమంగా నిర్వహించేందుకు సాయి శక్తుల తమ వంతు కృషి చేస్తానని తెలిపారు ముఖ్యంగా మండల వ్యాప్తంగా సమస్యలపై వచ్చే ప్రజలకు అండగా నిలుస్తామని తెలిపారు ఇకనుంచి ప్రతి బిజెపి కార్యకర్త నాయకుడు పార్టీని ప్రజల్లోకి తీసుకు వెళ్లడమే కాకుండా పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని దిమవ్యాంతం చేశారు ముఖ్యంగా ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగురుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు వడ్లపూడి నుండి కులంకుదురు వరకు ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు పోవడం జరుగుతుందని తెలిపారు అంతే కాకుండా ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు ముఖ్యంగా మాజీ మండల అధ్యక్షులు సహకారాలు తమకు అవసరమని కోరారు యువతకు పార్టీలో ప్రత్యేక ప్రాధా న్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు పార్టీ కార్యాలయ ప్రారం భోత్సవం వేడుకగా చేసేందుకు సిద్ధమవుతున్నామని తెలిపారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan